


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

ప్రముఖ గాయని వాణీజయరాం మరణం బాధాకరం. ఆ మధురగాయని అత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి అభ్యర్థిగా డాక్టర్ చిరంజీవిరావు



శాసనమండలి ఎన్నికలకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అధికారికంగా అభ్యర్థిని ప్రకటించింది. వచ్చే నెలలో ఈ ఎన్నిక జరుగనున్నది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి డాక్టర్ వేపాడ చిరంజీవి రావును అభ్యర్థిగా నియమిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె అచ్చన్నాయుడు శనివారం ప్రకటించారు. డాక్టర్ చిరంజీవి రావు ఎంపిక వ్యూహాత్మకంగా జరిగిందని 2లో

# 'చంద్రన్న'తోనే రైతురాజ్యం: లోకేష్



రానున్న ఎన్నికలలో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయటం ద్వారా రైతురాజ్యం ఏర్పాటు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం పూతలపట్టు నియోజకవర్గం నల్లంగాడులో మామిడి రైతులతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వైసీపీ ప్రభుత్వం వచ్చాక తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా మామిడి రైతుల పరిస్థితి అస్తవ్యస్తంగా 2లో

# రిజర్వేషన్‌లు పునరుద్ధరిస్తాం



**బీసీ ప్రతినిధులకు లోకేష్ హామీ**

**బీసీల మధ్య చర్చకు రావాలంటూ మంత్రి వేణుకు సవాల్**

**టిడిపి అధికరంలోకి రాగానే ఉపకులాల వారీగా కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం**

వైసీపీ పాలనలో బీసీలకు తగ్గించిన రిజర్వేషన్‌లను తెలుగుదేశం అధికారంలోకి రాగానే తిరిగి పునరుద్ధరిస్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. బీసీ సంక్షేమంపై మంత్రి వేణు తనపై విసిరిన ఛాలెంజ్ స్వీకరిస్తున్నట్లు చెప్పారు. పాదయాత్ర జరిగే ప్రదేశానికి వస్తే బీసీ వర్గాల మధ్యనే టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు ఏం చేసిందీ చెప్పేందుకు సిద్ధంగా వున్నానని ప్రకటించారు. బీసీ వర్గాల మధ్యనే తనతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం వజ్రాలపల్లి క్యాంప్ వద్ద బీసీ సామాజిక వర్గ ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి సంభాషణ జరిపారు. ఈ సందర్భంగా బీసీ సామాజికవర్గ ప్రతినిధులు పలు అంశాలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. గీత కార్మికులకు, ఈడిగలకు ప్రభుత్వం ఏవిధమైన సహాయం అందించటం లేదని, మద్యం షాపుల్లో కల్లుగీత కార్మికులకు 25శాతం కేటాయింపులు లేవని, 45యేళ్లకే బీసీమహిళలకు పెన్షన్ ఇవ్వటం లేదని వారు లోకేష్ కు వివరించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెండు లక్షలమందికి పైగా వడ్డెరలు వున్నారని, పనులు దొరక్క ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని చెప్పారు. క్వారీలలో కొంతశాతం తమకు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.

విశ్వబ్రాహ్మణులను, పద్మశాలీలను ఆదుకోవాలని కోరారు.రాజకులు, కురుబాలు, యాదవ సామాజిక వర్గాల వారు తాము పడుతున్న ఇబ్బందులను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క గొర్రెపిల్లను సైతం ఇవ్వలేదని చెప్పారు. వారి సమస్యలన్నింటిపైనా లోకేష్ సానుకూలంగా స్పందించారు.

**సొంత సామాజిక వర్గానికే పదవులన్నీ**

వైసీపీ పాలనలో పదవులన్నీ సొంత సామాజిక వర్గానికి చెందిన వారికే ఇచ్చారని లోకేష్ ధ్వజమెత్తారు. దాదాపు వేయి ముఖ్యపదవులు సిఎం సామాజిక వర్గానికి చెందిన వారికే దకాయన్నారు. ఆ పదవులకు బీసీలు పనికిరారా అని ఆయన ప్రశ్నించారు. ఆదరణ పథకాన్ని నిలిపివేసి, పనిముట్లు తో పాటు బీసీలు చెల్లించిన పదిశాతం సొమ్మును 2లో




# శకపురుషుడు ఎన్.టి.ఆర్: టిడి జనార్ధన్




నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా భావి తర తరాలకు స్ఫూర్తి కావాలనే ఉద్దేశ్యంతో ఓ బృహత్తర కార్యక్రమాన్ని మొదలు పెట్టామని, తెలుగు దేశం పార్టీ రాజకీయ కార్యదర్శి టి.డి జనార్దన్ తెలిపారు. విజయవాడలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్టీఆర్ శత జయంతి కమిటీ ఛైర్మన్ జనార్దన్ మీడియాతో మాట్లాడారు. ఎన్.టి.రామారావు సినిమా రంగంలో ఎన్నో చిరస్మరణీయమైన పాత్రలను పోషించి తెలుగు వారి ఆరాధ్య నటుడుగా నీరాజనాలందుకున్నారన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన ప్రారంభించిన పథకాలతో ప్రజానాయకుడుగా 2లో

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 8వ రోజు




## 03-02-2023

**ఉత్తర బ్రాహ్మణపల్లె, తవణంపల్లి మండలం, పూతలపట్టు నియోజకవర్గం (చిత్తూరుజిల్లా)**

**రాష్ట్రమేమైనా మీ తాత జాగీరా జగన్ రెడ్డీ?**

ఈరోజు ఉదయం పాదయాత్రకు బయలుదేరే ముందు వజ్రాలపల్లి క్యాంప్ సైట్ లో బిసి సోదరులతో సమావేశమయ్యాను. జగన్ ప్రభుత్వం కుర్చీ లేని కార్పొరేషన్ ఇచ్చి, ఒక్క గొర్రె పిల్లని కూడా ఇవ్వలేదని కురుబలు ఆవేదన వెలిబుచ్చారు. కల్తీమద్యం అమ్ముకోవడానికి ప్రభుత్వం తమను వేధిస్తున్నదని గీతకార్మికులు బాధపడ్డారు. తమకు చెందాల్సిన క్వారీలను వైసిపి నేతలు ఆక్రమించి మైనింగ్ చేస్తుండటంతో తాము ఉపాధికోసం పొరుగు రాష్ట్రాలకు వలసవెళ్లాల్సి వస్తోందని వడ్డెరసోదరులు వాపోయారు. ముఖ్యమంత్రీ... మీ పాపపు సంపాదన కోసం ఇంతమంది బలహీనుల పొట్టగొట్టడం ధర్మమా?

వల్లంగాడలో యోగానంద అనే యువకుడు నన్ను కలిశాడు. తన తల్లి గోపమ్మ పేరిట టిడిపి హయాంలో ఇల్లు వచ్చిందని, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇంటి బిల్లులు ఇవ్వకుండా మూడేళ్లుగా తిప్పుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చాడు. వాలంటీర్ ను అడిగితే మీరు టిడిపి వాళ్లు కాబట్టి బిల్లులు రావని చెబుతున్నారన్నాడు. అదే గ్రామానికి చెందిన సుమిత అనే చెల్లి మాట్లాడుతూ... మా ఇంటికి నాలుగువైపులా వైసిపి వారు ఉన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక మా గోడపక్కన గుంతలుతవ్వి మరుగుదొడ్లు కట్టడంతో ప్రహరీగోడ కూలిపోయింది. మాకు నడిచే దారికూడా లేకుండా చేస్తున్నారని కన్నీటి పర్యంతమైంది. టిడిపి వాళ్లయితే బిల్లులు ఇవ్వరా, నడవడానికి వీల్లేకుండా దారి మూసేస్తారా? రాష్ట్రం ఏమైనా మీ తాతజాగీరా జగన్ రెడ్డీ?

కొండ్రాజుకాల్వలో మహిళలతో సమావేశమయ్యాను. సుమిత్ర అనే అక్క మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల్లో టిడిపి మద్దతుతో సర్పంచ్ గా పోటీచేశానని వైసిపి నేతలు కక్షగట్టి వేధిస్తున్నారని ఆవేదన చెందింది. నాకు సొంత ఇల్లుకూడా లేదు. రోడ్డుపక్కన చిన్నగుడిసె వేసుకొని తలదాచుకుంటున్న తమ ఇంటికి విఆర్ఓ వచ్చి సామాన్లన్నీ రోడ్డుపై పడేశారని కన్నీరుమున్నీరైంది. మంజుల అనే పెద్దమ్మ మాట్లాడుతూ 7సంవత్సరాల తన మనుమరాలిపై వైసిపికి చెందిన 70ఏళ్ల కామాంధుడు అత్యాచారానికి పాల్పడ్డాడని, కేసుపెడితే ఎమ్మెల్యే వత్తిడితో నామమాత్రపు సెక్షన్లు పెట్టి బెయిల్ వచ్చేలా చేశారని రోధించింది. పైగా ఆ మానవమృగంపై కేసుపెట్టామని తమ రేషన్ కార్డు తీసేశారని, పథకాలు నిలిపివేశారని వాపోయింది. ఈ ఘటనలు సైకోపాలనకు నిదర్శనం కాదా?

పూతలపట్టుకు చెందిన ఇందిర మాట్లాడుతూ గడపగడపకు కార్యక్రమంలో తమ ఇంటికి వచ్చిన ఎమ్మెల్యేతో తమ బిడ్డకు విద్యాదీవెన పథకం రావడంలేదని ప్రశ్నించాను. దాన్ని మనసులో పెట్టుకుని నాపై, నా భర్తపై ఎమ్మెల్యే అనుచరులు దాడిచేశారు. తిరిగి నా భర్తపై అక్రమంగా 307సెక్షన్ కేసు పెట్టి నెల రోజులు జైల్లో పెట్టారని ఆవేదన చెందింది. ఒక ఉన్మాది రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే పాలన ఎంత అరాచకంగా ఉంటుందో ఈ సంఘటనలు అద్దంపడుతున్నాయి. ఈ అరాచకపాలనపై పోరాడేందుకే నేను యువగళం పేరుతో పాదయాత్ర ప్రారంభించాను.

రాష్ట్రప్రజలారా... సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేహక్కు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించారు. కార్ల్ మార్క్స్ చెప్పినట్లుగా పోరాడితే పోయేదేమీ లేదు...బానిస సంకెళ్లు తప్ప. రాక్షసపాలనపై పోరాడదాం రండి!

Yours
Nara Lokesh

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి అభ్యర్థిగా డాక్టర్ చిరంజీవిరావు

(మొదటిపేజి తరువాయి)

భావించవచ్చు. క్షేత్రస్థాయిలో పరిశీలన, పార్టీ ముఖ్యనాయకుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకున్న అనంతరం డాక్టర్ చిరంజీవిరావు అభ్యర్థిత్వాన్ని చంద్రబాబు ఖరారు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వున్న సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. మరో 12 సంవత్సరాల పాటు సర్వీసు మిగిలి వుండగానే డాక్టర్ చిరంజీవిరావు స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. డాక్టర్ చిరంజీవిరావుకు విద్యావేత్తగా మంచి పేరుంది. డాక్టర్ చిరంజీవిరావు వద్ద విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు ఉత్తరాంధ్రతో పాటు వివిధ ప్రాంతాలలో ఉన్నత ప్రాంతాలలో కొనసాగుతుండటం వచ్చే ఎన్నికలలో కలసివచ్చే పరిణామంగా భావించవచ్చు. ఒక విద్యావేత్తగానే కాకుండా భార్యతో కలసి డాక్టర్ చిరంజీవిరావు చేసే సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతోమందిని ఆదుకుంటున్నాయి. ఎకానమీ చిరంజీవిరావుగా ఆయన విద్యార్థులలో గుర్తింపు, ప్రాచుర్యం పొందారు. కష్టాలు, సవాళ్ళు ఎదురైనప్పుడు వాటిని అధిగమించటంలో డాక్టర్ చిరంజీవిరావు దిట్ట. పదవతరగతి పరీక్షలో ఫెయిల్ అయిన చిరంజీవిరావు తనను తాను మలచుకుంటూ ఆ స్థాయికి ఏ విధంగా చేరుకున్నదీ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా వివరిస్తుంటారు. అదే విద్యార్థులను సైతం అన్నీ అంశాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నారు. రావికమతం మండలం దొండపూడిలోని సాధారణ పేద కుటుంబంలో జన్మించిన చిరంజీవిరావు చిన్నతనం నుంచే పేదరికం అనుభవించి విద్యాభ్యాసం గావించారు. కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఏం ఏ చదివారు. ఆ సమయంలో చిరంజీవిరావు యునివర్సిటీ టాపర్ గా నిలిచారు. అనంతరం ఉపాధ్యాయ శిక్షణ పొంది 11996లో నిర్వహించిన డీఎస్సీ (ఎస్జీటీ) పరీక్షలో విశాఖ జిల్లా టాపర్‌గా నిలిచారు. 1998 లో జరిగిన డీఎస్సీ లో స్కూల్ అసిస్టెంట్ పరీక్షలో ఉత్తీర్ణులై మరోసారి టాపర్ గా నిలిచారు. అనంతరం 2002 లో ఏపీఎస్సీ నిర్వహించిన జూనియర్ కళాశాల అధ్యాపక పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభా కనబరిచారు. అపప్టి నుంచి అర్థశాస్త్ర అధ్యాపకునిగా విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడ్డారు.

# శకపురుషుడు ఎన్.టి.ఆర్: టిడి జనార్ధన్

(మొదటిపేజి తరువాయి)

జేజేలందుకున్నారని చెప్పారు. ఎన్టీఆర్ తెలుగునాట మాత్రమే కాక, భారత రాజకీయాలలోనూ క్రియాశీలకమైన పాత్ర పోషించి, జాతీయ నాయకుడుగా ప్రతిపక్షాలను . ఏకత్రాటి మీదకు తెచ్చిన దూరదృష్టి కల నాయకుడని ప్రశంసించారు. ఎన్టీఆర్ సినిమా ప్రస్థానం, రాజకీయ, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన సమగ్రమైన సమాచారంతో వెబ్ సైట్ రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్‌తో చిత్ర రంగంలో పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు, రాజకీయ రంగంలో సాన్నిహిత్యం వున్న నాయకులు, పనిచేసిన వారి వ్యాసాలు, ప్రముఖుల కథనాలు, సందేశాలు , అరుదైన ఫొటోలతో ఒక ప్రత్యేక సంచిక రూపొందుతుందని జనార్ధన్ వివరించారు. అలాగే ఎన్టీఆర్ శాసనసభలో చేసిన ప్రసంగాలు, చారిత్రక ప్రసంగాలతో మరో రెండు పుస్తకాలు కూడా ప్రచురిస్తున్నామని జనార్ధన్ తెలిపారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడాలని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనకు చరమ గీతం పలకాలని నట జీవితాని త్యాగం చేసి 1982 మార్చి 29న తెలుగు దేశం పార్టీని ప్రారంభించిన మహోన్నత నాయకుడు,ఆదర్శ ప్రజా సేవకుడు, తెలుగు జాతికి స్ఫూర్తి ప్రదాత అన్న ఎన్ .టి .ఆర్ అని జనార్ధన్ ప్రశంసించారు. సమాజమే దేవాలయమని, ప్రజలే దేవుళ్ళని నమ్మిన ఎన్.టి.ఆర్. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చరిత్రను సృష్టించాయన్నారు. ఎన్టీఆర్ భౌతికంగా దూరమై 27 సంవత్సరాలు అయినా ఆయన ఇప్పటికీ జాతికి స్ఫూర్తి నిస్తూనే వున్నారన్నారు. ఎన్టీఆర్ ఘన కీర్తిని చాటే విధంగా విజయవాడ , హైదరాబాద్‌లలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా రెండు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని, తెలుగుదేశం అధినేత నారా చంద్ర బాబు నాయుడు, ఇతర జాతీయ నాయకులు, సినిమారంగ ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొంటారని జనార్ధన్ తెలిపారు . ఈ కమిటీలో సీనియర్ నాయకులు ఎమ్ .ఏ .షరీఫ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, అట్లూరి అశ్విన్, తెలుగు వన్ కంఠంనేని రవి శంకర్, నిర్మాతలు కాట్రగడ్డ ప్రసాద్, అట్లూరి నారాయణ రావు, సీనియర్ జర్నలిస్టులు విక్రమ్ పూల, భగీరథ, పారిశ్రామిక వేత్త మధుసూదన రాజు, మండవ సతీష్ , కాసరనేని రఘురామ్ శ్రీపతి సతీష్ వివిధ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామ్మోహన్ రావు . సత్యనారాయణ , వినాయకరావు తదితరులు కూడా తమ సహకారాన్ని అందిస్తున్నారని జనార్ధన్ తెలిపారు. అయితే ఈ ప్రయత్నానికి అన్నగారి అభిమానులు, వారితో సాన్నిహిత్యం ఉండి, మర్చిపోలేని సంఘటనలు, అపురూపమైన ఫోటోలు ఎవరి దగ్గర వున్నా తమకు tdjanardhan@gmail.com మెయిల్ లేదా 9866178085 మొబైల్ నంబర్ కి వాట్సప్ పంపించాలని మీడియా ద్వారా జనార్ధన్ విజ్ఞప్తి చేశారు.

# రిజర్వేషన్‌లు పునరుద్ధరిస్తాం

(మొదటిపేజి తరువాయి)

సైతం తిరిగి ఇవ్వలేదని లోకేష్ విమర్శించారు. టిడిపి హయాంలో నేతన్నలను ఆదుకునేందుకు ఎన్నో పథకాలు అమలు చేసినట్టు చెప్పారు. బీసీలకు కులం సర్టిఫికేట్ ఇచ్చేందుకు సైతం ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయటం దారుణమన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసీ వర్గాలకు ఉప కులాలవారీగా కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం చేపట్టగలమని హామీ ఇచ్చారు. బీసీలలో పేదరికం లేకుండా చేయగలమని చెప్పారు.

**కొండ ఎక్కగలవా?**

చంద్రబాబు వయసుపై సిఎం అవహేళనగా మాట్లాడుతున్నారని, ఆయనతో పోటీపడి తిరుమల కొండ ఎక్కగలవా అని జగన్ ను లోకేష్ ప్రశ్నించారు. పరదాలు కట్టుకుని తిరిగే జగన్, నిత్యం ప్రజలలో తిరిగే చంద్రబాబుకు పోలిక ఎక్కడని అన్నారు. బాబు అంటే బ్రాండ్, జగన్ అంటే జైలు అని లోకేష్ విమర్శించారు. ప్రతిరోజూ కేసులు పెట్టి వేధించటం ఎందుకు, 175 నియోజకవర్గాలకు సంబంధించి ఒకేసారి 175 కేసులు పెట్టుకో జగన్ అంటూ లోకేష్ సవాల్ విసిరారు.

# 'చంద్రన్న'తోనే రైతురాజ్యం: లోకేష్

(మొదటిపేజి తరువాయి)

తయారయిందన్నారు. చంద్రబాబు హయాంలో మామిడి రైతులకు గిట్టుబాటు ధరపై అదనంగా మరో రెండు రూపాయలను ఇచ్చి మామిడి రైతులను ఆదుకున్న విషయాన్ని వారు గుర్తుచేశారు. లోకేష్ స్పందిస్తూ అన్నం పెట్టె రైతన్న కంటతడి పెడితే రాజ్యం సుభిక్షంగా వుండదన్న విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలన్నారు. అన్నదాతలను ఆదుకోకుంటే రానున్న రోజుల్లో తినడానికి తిండిగింజలు సైతం దొరకవాని జగన్ తెలుకోవాలని హెచ్చరించారు. జగన్ సైతం అన్నమే కదా తినాల్సింది, రెండువేల నోట్లు, బూమ్ బూమ్ బీర్లు తాగి బతకలేరుకదా అని ఆయన ఎద్దేవా చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే మామిడి రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు పాలిచ్చే ఆవును కాదనుకొని, తన్నే దున్నను తెచ్చుకున్నామని బాధపడుతున్నారని లోకేష్ చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించటం తో పాటు, వారికి ఏకష్టమూ రాకుండా చేస్తామని చెప్పారు.

**పోలీసులూ బాధితులే**

వైసీపీ పాలనలో పోలీసులూ బాధితులెనని లోకేష్ చెప్పారు. పోలీసులకు సమయానికి జీతాలు, టిఏ లు డి ఏ లు ఇవ్వటం లేదని తెలిపారు. పోలీసులలో సైతం ఆర్థిక ఇబ్బందులకు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. తమకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించిన పోలీసులను ఉన్నతాధికారులు అక్రమ కేసులు పెట్టడం, సస్పెండ్ చేయటం వంటి చర్యలతో వేధిస్తున్నారని తెలిపారు. అవినీతికి పాల్పడే అధికారులు మినహా మిగిలిన వారంతా ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## టిడిపితోనే అణగారిన వర్గాలకు గుర్తింపు

బిసిలు, ఎస్సిలు, ఎస్టీలు, మైనార్టీలు, క్రిస్టియన్లు తెలుగుదేశం పార్టీకి ఎనలేని సంపదని, వారందరికి రాజకీయంగా సామాజికంగా గుర్తింపు వచ్చిందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీలోనేనని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.డి నజీర్ పేర్కొన్నారు. ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీల నిధులు జగన్ రెడ్డి ప్రభుత్వం మింగేయడం జరిగింది తప్ప ఈ వర్గాలకు ఒక్క పైసా కూడా లాభం చేకూర్చలేదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాష్ట్ర వ్యాప్తంగా అనుబంధ సంఘాలు అనేక సమస్యలమీద పోరాటాలు చేస్తున్నారని చెప్పారు. జగన్ పాలనలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీలను ఊచకోత కోస్తున్నారని ఆరోపించారు. జగన్ బంధువులకు డిస్టిలరీ ఫ్యాక్టరీలు వున్నాయని చెప్పారు. మద్యం అధిక రేట్లకు అమ్మి కొన్ని వేలకోట్లు జగన్ జేబులోకి వెళ్తున్నాయి. ఇసుక వైకాపా నాయకులే దోచుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శివరామయ్య, షేక్ అబ్దుల్ గని, కారంగి అనీల్ కుమార్, సాపాటి రత్నం, బొల్లెద్దుల సుశీలరావు, కోడూరి అఖిల్, గుడిమెట్ల దయరత్నం, దాసరి రమణ, యం.డి. హఫీజ్, షేక్ రుస్తుంబాబు, షేక్ చిన్న బాజీ, మూడావత్ శ్రీను నాయక్, కూనంనేని వెంకటరమణ, యనమల ప్రకాష్, షేక్ జమీర్, లింగంగుంట్ల ఆదం, దర్శనపు యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## 100 కిలోమీటర్ల గోడ పత్రిక ఆవిష్కరణ

రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువత గొంతుక తానై యువత భవిష్యత్ కోసం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యువనాయుకులు నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాద యాత్ర ఈ రోజు 100 కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా ఈరోజు సీతానగరం మండల కేంద్రం లో 100 కిలోమీటర్ల గోడ పత్రికను ఆవిష్కరించి లోకేష్ బాబు, సంఘీభావం తెలిపిన పార్వతీపురం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జీ బొబ్బిలి చిరంజీవులు, సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లి తిరుపతి రావు, సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు, పెదభోగిల మాజీ సర్పంచ్ బుడితి శ్రీనివాస్, పెదభోగిళ సర్పంచ్ జొన్నాడ గరికయ్య తెలిజమ్మ, పార్వతీపురం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోను దేవి చంద్రమౌళి, సీతానగరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అనంతగిరిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి': కిడారి శ్రావణ్ కుమార్



అరకు నియోజకవర్గం అనంతగిరి మండలంలో మండల అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు అధ్వర్యంలో అనంతగిరి పంచాయతి బార్జోల గ్రామం, టోకురు పంచాయితి బయలుగూడ గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నాగా గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు అనంతరం అనంతగిరి పంచాయితి బార్జొల గ్రామంలో యువకులకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా వాలీబాల్ కిట్టు,వృద్దులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బార్జోల గ్రామంలో తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని రోడ్డు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధం కావాలని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని నిత్యవసర వస్తువులు కరెంట్ చార్జీలు గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు గిరిజన ప్రాంతం అభివృద్ధి సంక్షేమనికి కనీసం వైసిపి ప్రభుత్వం పట్టించుకునే పరిస్తితిలో లేదని వైసిపి ప్రభుత్వనికి బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంటిపార్తి బుజ్జి బాబు,మండల ప్రధాన కార్యదర్శి తెడబరికి ఆనంద్,జిల్లా అధికార ప్రతినిధి జోగులు రైతు కార్యదర్శి సారా దోన్ను జిడ్డా లక్ష్మణ్ వైస్ సర్పంచ్ నరేంద్ర మాజీ వైస్ ఎంపీపీ, కిల్లో శ్యామ్, రత్నా రాజా శ్యామ్ , సాయిరాం నాగేశవరరావు రామి నాయుడు కాలరాజు తదితులున్నారు.



యువగళం పాదయాత్ర సందర్భంగా పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం అక్రమ కేసులు బనాయించడం, వాహనాలు స్వాధినం చేసుకోవటంతోపాటు కార్యకర్తలపై దౌర్జన్యం చేసిన డిఎస్పీ సుధాకర్‌రెడ్డిపై చర్య తీసుకోవాలని కోరుతూ డిజిపి కార్యాలయంలో అధికారికి వినతి పత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

## సీబీఐ కేసులో సాక్షుల్ని సీఎస్ తన కారులో తీసుకెళ్లటం ఏంటి?

\- జీవి రెడ్డి

వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజు ఎంపీ అవినాష్ రెడ్డి తన ఫోన్ నుంచి భారతిరెడ్డి పీఏ నవీన్, సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిలకు ఫోన్ చేశారని సీబీఐ విచారణలో తేలింది. ఇందులో తప్పేముందని సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీ.వి రెడ్డి పేర్కొన్నారు. అందులో తప్పు ఉందో లేదో సీబీఐ తేల్చుతుందన్నారు. జీవి రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ సజ్జలపై విరుచుకుపడ్డారు. మీరేం చేసినా తప్పు కాదు, ఎదుటివారు ఏం మాట్లాడుకున్నా తప్పా? అని ప్రశ్నించారు. గతంలో మాజీ ఎన్నికల కమిషన్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, బీజేపీ నేత సుజనా చౌదరి కలిసి మాట్లాడుకుంటే ఏదో కుట్ర చేస్తున్నారంటే వైసీపీ నేతలు నానా రచ్చ చేశారన్నారు. సీబీఐ కేసులో సాక్షులుగా ఉన్న వారిని సీఎస్ జవహర్ రెడ్డి తన కారులో ఎక్కించుకుని వెళ్లటం ఏంటి? ప్రభుత్వ అధికార కార్యక్రమం ఉంటే ఆ పని చూసుకుని వెళ్లాలి. కానీ సీబీఐ విచారణ జరుగుతున్న ప్రాంతంలో ఆయనకే ఏం పని? సీఎస్ రంగ ప్రవేశం చేశారంటే దీని వెనుక పెద్దలు ఉన్నారనేది స్పష్టమవుతోందని ఆయన పేర్కొన్నారు. త్వరలో నిజాలు బయటకు వస్తాయన్నారు. సీబీఐ అధికారులు ఏపీకొస్తే సీఎం జగన్ తన పర్యటనలు వాయిదాలు వేసుకుని హడావుడిగా ఢిల్లీ వెళ్లి, పైకి మాత్రం సమ్మిట్ లో పాల్గొనడానికి అని చెబుతున్నారన్నారు. సీఎం ఢిల్లీ పర్యటన ఉంటే వారం ముందుగానే మీడియాకు వెల్లడిస్తారు. కానీ హడావుడికి సీఎం ఢిల్లీ వెళ్లటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి హత్య జరిగి 4 ఏళ్లు అవుతున్నా నేటి వరకు జగన్ కుటుంబసభ్యుల తీరు అనుమాస్పదంగానే ఉందని చెప్పారు. హత్య జరిగిన రోజు చంద్రబాబు, టీడీపీ నేతలు చంపారంటూ ఆరోపణలు చేశారన్నారు. తర్వాత ఆస్తి కోసం వివేకా కూతురు, అల్లుడే హత్య చేశారని కథలు అల్లినట్టు చెప్పారు. చివరకు వివేకానందరెడ్డికి అక్రమ సంబంధమే హత్యకు కారణమంటూ మరో కథ అల్లి ఆయన వ్యక్తిత్వంపై ఆరోపణలు చేశారన్నారు. కొన్ని రోజులకు వివేకా హత్య వైయస్ కుటుంబ సభ్యుల పనేనని ప్రజలకు తెలిశాక, దానిపై ఎవరూ మాట్లాడకూడదంటూ మార్చి 29 తేది 2019న కోర్టు నుంచి గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్నారని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సిట్ వేసి విచారణ ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే వివేకా హత్యలో ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీనివాసరెడ్డి 2019 సెప్టెంబర్ 2న ఆత్మహత్యకు పాల్పడినట్టు చెప్పారు. తర్వాత వివేకానందరెడ్డి శవానికి కుట్లు వేసిన ఆస్పత్రి ఎండీ ఈసీ గంగిరెడ్డి అనారోగ్యంతో చనిపోయాడన్నారు. ఇవన్నీ అనుమానాలకు తావిస్తున్నాయి. అందుకే వివేకా కూతురు సునీత హైకోర్టును ఆశ్రయించి సీబీఐ విచారణ కోరిందని చెప్పారు. కానీ సీబీఐ విచారణకు సహకరించకుండా సీబీఐ అధికారుల్ని సైతం బెదిరించారు. ఒక కన్ను ఇంకో కన్నును ఎందుకు పొడుచుకుంటుంది అన్న జగన్ సొంత బాబాయి హత్య కేసును నాలుగేళ్ల నుంచి ఎందుకు తేల్చలేకపోయారు? నాడు జగన్, వైసీపీ నేతలు టీడీపీ నేతలపై ఆరోపణలు చేసి గత ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందారని చెప్పారు. వివేకా హత్యకు ముందే అన్ని విషయాలు జగన్ కి తెలుసు. వివేకాను ఎవరు చంపబోతున్నారో, ఎలా చంపబోతున్నారో కూడా తెలుసన్నారు. కానీ రాజకీయ లబ్ది కొసమే నాడు టీడీపీపై తప్పుడు ఆరోపణలు చేశారని చెప్పారు. కానీ ఇప్పుడు వివేకా హత్య కేసులో అసలు నిందితులు సొంత కుటుంబ సభ్యులేనని సీబీఐ విచారణలో తేలుతోందన్నారు. నాడు నారా సుర రక్త చరిత్ర అంటూ రాసిన తప్పుడు రాతలకు నేడు ఏం సమాధానం చెబుతారు? అని జీవీ రెడ్డి వైసీపీ నేతల్ని నిలదీశారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సామాన్యుల బ్రతుకు దుర్భరంగా మారింది. పెట్రోల్, గ్యాస్, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు, నిత్యావసరాల ధరలు పెరిగాయి. రాబోయే ఎన్నికలలో చంద్రబాబును సీఎం చేయాలి

- నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే

## యువగళం పాదయాత్ర 100 కిమీ పూర్తి : జ్యోతుల నెప్రూ



జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువ గళం పాదయాత్ర వంద కిలో మీటర్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెప్రూ వంద కిలోమీటర్లు బ్రోచర్ని ఆవిష్కరించారు. జ్యోతుల నెప్రూ మాట్లాడుతూ ఇన్ని కిలోమీటర్లు పాదయాత్ర చేశారని ప్రచారం చేసుకునే టైపు కాదు లోకేష్‌దని ఆ యాత్ర వల్ల ప్రజలకు ఏం మేలు జరిగిందని ఆలోచిసారని ఆయన అన్నారు. యువగళం పాదయాత్రలో ఆయన వేసే ప్రతి అడుగుకీ ఓ అర్థం ఉంది. ప్రతి మజిలీ ప్రజల ప్రయోజనానికే అంకితం చేయాలన్న తపన ఉందియువగళంపాదయాత్ర అడుగుజాడలు ప్రజలకు గుర్తుండి పోయేలా చేస్తున్నారు లోకేష్ తన పాదయాత్ర మరో మూడు వేల 900 కిలోమీటర్లు ప్రజల కోసం ఈ రాక్షస ప్రభుత్వ అంతం కోసం ఆయన అడుగులు వేసి ఈ రాష్ట్ర భవిష్యత్తును మార్చే విధంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నానని నెప్రూ అన్నారు.

## వైసిపికి తొత్తుల్లా వ్యవహరిస్తున్న ఖాకీలు : ముద్దరబోయిన



వైఎస్ఆర్సిపికి తొత్తుల్లా వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసులు త్వరలో కాకి దుస్తులు వదిలి ఖైదీ దుస్తులు ధరించే రోజులు దగ్గర పడ్డాయని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకపాలన సాగిస్తున్న వైసిపి పోలీసులను తన చెప్పు చేతల్లో ఉంచుకొని ఏదైనా సాధించవచ్చు అని భ్రమలో ఉందన్నారు. కొందరు పోలీసులు అధికార పార్టీ నాయకులు ఏం చెప్తే అది చేస్తున్నారని అలాంటివారు భవిష్యత్తులో తమ కాకీ దుస్తులను విడిచి ఖైదీ దుస్తులు ధరించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 100 కిలో మీటర్లు పూర్తవగానే వైసిపి పెద్దలకు ప్యాంట్లు తడుస్తున్నాయన్నారు. అందుకే యువగళం ను ఏదో రూపేనా ఆపాలని పోలీసులను అడ్డం పెట్టుకొని కుట్రలు చేస్తున్నారన్నారు. పాదయాత్ర బంగారు పాల్యం చేరుకోగానే విద్యుత్ నిలిపివేసిన అధికారులు అన్ని అనుమతులు ఉన్న పాదయాత్రలోని వాహనాలను సీజ్ చేశారన్నారు. బహిరంగ సభను జరగకుండా అడ్డుకున్నారని అక్కడ డిఎస్పి సుధాకర్ రెడ్డి పోలీసుల పేరుతో కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయించాన్నారు. పోలీస్ దుస్తుల్లో ఉన్న కొందరికి నేమ్ బ్యాడ్జీలు కూడా లేవని అంటే పోలీసుల పేరుతో ప్రభుత్వం రౌడీలతో దాడి చేయించిందనే అనుమానం కలుగుతుందన్నారు. లాఠీ చార్జిలో గజేంద్ర అనే వాలంటీర్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య ఉన్నరన్నారు. దాడి చేసిన వారే తిరిగి టిడిపి కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు పెట్టడం దారుణం అన్నారు.

# తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు : బడేటి చంటి



ముఖ్యమంత్రి తాటాకు చప్పుళ్ళకు భయపడేదిలేదని, యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై టీడీపీ పోరాటం కొనసాగి తీరుతుందని ఆ పార్టీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు ఒకటవ డివిజన్ నల్లదిబ్బ సాయి నగర్ నుండి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టీడీపీ ఇంఛార్జి బడేటి చంటి పాదయాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడచిన మూడున్నరేళ్ళలో వైసీపీ పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, విమర్శించడం నేరంగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రజల వద్దకు వచ్చేందుకు భయపడే ముఖ్యమంత్రి ప్రజల వద్దకు వెళ్ళే ప్రతిపక్ష నేతలను పోలీసుల సహాయంతో అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వైసీపీ వెన్నులో వణుకు మొదలైందని ఆయన అన్నారు. శాంతియుతంగా సాగుతున్న పాదయాత్రను బంగారుపాళ్యంలో అడ్డుకోవడం దారుణమని, ముఖ్యంగా డీఎస్పీ సుధాకర్ రెడ్డి ప్రభుత్వ పెద్దల మాటలు విని, ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. పాదయాత్ర చేసేవారిపై 307 హత్యాయత్నం కేసులు నమోదు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాదయాత్ర సమయంలో టీడీపీ ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించి ఉంటే ఆయన పాదయాత్ర ముందుకు సాగేదా అంటూ నిలదీశారు. వివేకా హత్య కేసులో సీబీఐ దూకుడు పెంచడంతో ఈ వ్యవహారం నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఏదిఏమైనా వచ్చే ఎన్నికల్లో వైసీపీ కి భంగపాటు తప్పదని బడేటి చంటి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్, కిల్లి జ్యోతి,రాము,ఆర్ కుమార్,సాయి, రాము, బలే సింగ్,పండు, మురళి, వెంకటేశ్వరావు మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకునేందుకే యువగళం : బొరగం శ్రీనివాసులు



అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకోవడానికే లోకేష్ పాదయాత్ర చేపట్టారని పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అన్నారు. యువతకు, విద్యార్థులకు, కర్షక, కార్మికులకు అండగా ఉండటానికి యువగళం పేరుతో 400 రోజుకి 4000 కిలోమీటర్లు చేస్తున్న పాదయాత్ర 100 కిలో మీటర్లు పూర్తయితేనే తాడేపల్లి లో ఉన్న జగన్ రెడ్డి తట్టుకోలేక పోతున్నాడనీ, పాదయాత్రలో లోకేష్ కి వస్తున్న ఆదరణ చూసి తట్టుకో లేక వైసిపి నాయకులు ఫ్యాంట్లు తడిపేసుకుంటున్నారనీ, పోలీసు వ్యవస్థను తన చేతిలో పెట్టుకుని పాదయాత్ర అడ్డుకోవటానికి చూస్తున్నారని అక్రమ కేసులు పెడుతున్నారనీ జగన్ అసమర్థ పాలనలో విసిగిపోయిన ప్రజలు స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొని సమస్యలు తెలియ జేస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు జరిగినా సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందని జగన్‌తో పాటు నిబంధనలు ఉల్లంఘించి వైసిపికి తొత్తులుగా వ్యవహరిస్తున్న పోలీ సులు కూడా జైలుకి వెళ్ళక తప్పదని హెచ్చరించారు. ఆ తరువాత బూసరాజుపల్లి లో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి జారం దాందినీ విద్యాసాగరిక, సుంకర వెంకట్రావు, పూసం ముక్కమ్మ, పైదా వసంతరావు, చోడెం రామచంద్రరావు, ఏలూరు పార్లమెంట్ ఐటీడిపి అధ్యక్షులు శావిలి సుభాష్ చంద్రబోస్, ఎస్సీ సెల్ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మానేల్లి బాలు, పసుమర్తి భీమేశ్వరరావు, గన్నిన సూర్యచంద్రరావు, తెలుగుమహిళా నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు కాకి లక్ష్మి గార్లు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై సమావేశం

స్థానిక పైలా శ్రీను ఇంటివద్ద జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గం పర్యటన సందర్భంగా గోకవరం మండల టిడిపి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెప్రూ ముఖ్యఅతిథిగా హాజరై చంద్రబాబు పర్యటన వివరాలు వెల్లడించారు. నెప్రూ మాట్లా డుతూ ఈనెల 15, 16వ తేదీల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నియోజవర్గంలో పర్యటిస్తున్నారని 15వ తేదీ మధురపూడి విమానాశ్రయంలో 3 గంటలకు వస్తారని ముఖ్య నాయకులు అంతా కార్లలో బయ లుదేరి 2గంటలకు మధురపూడి చేరుకోవాలని అక్కడనుండి ర్యాలీగా బయల్దేరి గుమ్మల దొడ్డి మీదుగా గోకవరం చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తారన్నారు.



జగన్ పాదయాత్ర సమయంలో టీడీపీ ప్రభుత్వం ఒక్క కేసు అయినా నమోదు చేసిందా? కేసులు నమోదు చేస్తేనో... ప్రచార రథం సీజ్ చేస్తేనో... యువగళం పాదయాత్ర ఆగదు.

- బోండా ఉమామహేశ్వరరావు

# బంట్రోతులను మించిపోతున్న అధికారులు

**కొల్లు రవీంద్ర**



కోర్టులు చివాట్లు పెడుతున్న సిగ్గు విడిచి జగన్ కు ఊడిగం చేస్తున్నారని కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఒక మర్డర్ కేసు లో సీబీఐ విచారిస్తున్న వ్యక్తి కోసం సీబీఐ విచారణ ఆఫీస్ ముందు వెయిట్ చేసి అతన్ని పికప్ చేసుకున్నాడని ప్రజలు వుమ్మివేస్తునారు. అసలు ఈ రాష్ట్రాన్ని ఎం చేద్దామని అనుకుంటున్నారు అర్థం కావడం లేదు. బంట్రోతులను మించి పోయి ఐఏఎస్ లు ఊడిగం చేస్తున్నారు.తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. వివేకా హత్య కేసు విషయంలో తాడేపల్లి కొంపలో సీబీఐ టెన్షన్ మొదలైంది. నిన్న జగన్, భారతిల సహాయకులు కృష్ణమోహన్ రెడ్డి, నవీన్‌లను ప్రశ్నించిన సీబీఐ తరువాతి టార్గెట్ ఎవరన్నదానిపై తాడేపల్లిలో ఆందోళన మొదలైంది. సీబీఐ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రచార వాహనాలను సీజ్ చేయటం, ఏ రాజ్యాంగం, ఏ చట్టం ప్రకారం పోలీసులు సీజ్ చేసారో సమాధానం చెప్పాలని అన్నారు. అధికార మదంతో వాహనాలను మాత్రమే సీజ్ చేయించగలవు జగన్ రెడ్డి.. యువగళమై లోకేష్ గారి వెంట వచ్చే అశేష జనవాహినిని మాత్రం ఆపలేవు. యువగళం పాదయాత్రపై వైసీపీ ప్రభుత్వం కుట్రల జోరు పెంచుతోంది. పోలీసులను ఉపయోగించుకుని నారా లోకేష్‌ని ప్రజలతో మాట్లాడనీయకుండా చేస్తోంది. పాదయాత్ర బంగారుపాళ్యం చేరుకోగా నారా లోకేష్ ని ప్రచార వాహనంపై నుంచి ప్రసంగించకుండా పోలీసులు అడ్డుకున్నారు దీన్ని ఇంతటి వదలం. ఫోన్ ట్యాపింగ్ చేయడం అంటే నమ్మకం లేకపోవడం. నమ్మకం లేకపోవడానికి కారణం భయం. ఈ తాడేపల్లి పిల్లికి సొంత పార్టీ ఎమ్మెల్యేలు అన్నా భయమే. సొంత చెల్లెలు, తల్లి అన్నా భయమే. ప్రజల్లోకి వెళ్లాలన్నా భయమే. ఇలాంటి మానసిక సమస్య ఉన్న వ్యక్తి నీ ప్రజలు తరిమి తరిమి కొట్టాలని కొల్లు రవీంద్ర అన్నారు.

## ఇళ్ల తొలగింపు సరికాదు



గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు 10వడివిజన్ స్టేడియం వెనక వాటర్ ట్యాంక్ పక్కన గల పేదప్రజలు నివసిస్తున్న ఇళ్ల తొలగింపు చేపట్టారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మరియు టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ తొలగింపును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు పొన్నూరు రోడ్డు లోని 40సంవత్సరాల నుండి నివసిస్తున్న పేదల ఇళ్లను డ్రైనేజీ పైపు మరమ్మత్తుల కోసం హుటాహుటిన ఎటువంటి సూచన చెయ్యకుండా ఇళ్లను తీసివేయ్యటం, మిగతా 200 ఇళ్లలను తీసివేయ్యాలని ముందుకు వెళ్లడం దారుణమని, ముందుగా కూల్చిన పేదలకు ఇళ్ళు ఇచ్చి ఆదుకోవాలని, లేకపోతే మిగతా వాళ్ళు ఉన్నపళంగా ఇళ్ళు ఖాళీ చేయించే ప్రయత్నం చెయ్యటం దారుణమని అన్నారు. డ్రైనేజీ పైపు లైన మరమ్మత్తులను చెయ్యటానికి 200ఇళ్లను కూల్చడం దారుణమని. తప్పకుండ పేదలకు న్యాయం చేసే వరకు ఏ ఇంటిని కూల్చకుండా తాను తెలుగుదేశం పార్టీ తోడుగా పోరాడతామని నసీర్ తెలిపారు.

## జీవో నంబర్1ని రద్దు చేయాలి




మాకినేని బసవయ్య పున్నయ్య భవనం లో ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకు జారీ చేసిన జీవో నెం 1 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, సిపిఎం జిల్లా కార్యదర్శి వైవి రావు, హైకోర్టు న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్, ముప్పాల సుబ్బారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, ఏపీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.



నరసరావుపేట నియోజకవర్గంలో రెండు రోజుల క్రితం వైసిపి దుండగుల కాల్పుల్లో గాయపడి చికిత్స పొందుతున్న రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షుడు వెన్న బాల కోటి రెడ్డిని పరామర్శించిన పల్నాడుజిల్లా టీడీపి అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వి.ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం 11వ వార్డు విద్య నగర్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అత్యంత దారుణంగా ఉందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏ గ్రామంలోనూ, పట్టణంలోనూ ప్రశాంతత లేదన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గన్ కల్చర్ తీసుకొచ్చారన్నారు. ఎటువైపు చూసినా దాడులు,హత్యలు,ప్రశ్నించిన వారి పై పోలీస్ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. సంక్షేమం పేరుతో నిత్యం ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. కుప్పలు తెప్పలుగా అప్పులు తెచ్చి, రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. పాలన మారకపోతే భవిష్యత్తు తరాలకు నష్టం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని డాక్టర్ చదలవాడ పేర్కొన్నారు. నారా లోకేష్ యువగాళం పాదయాత్రలో 100 కిలోమీటర్ల పూర్తయినందున పోస్టర్ను ఆవిష్కరించి యువ నేతకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కల్లం రమేష్ రెడ్డి, మండది ప్రభుదాస్, వెంకటేశ్వర్లు, సింగయ్య, షేక్ ఖలీల్, పూల బాజీ, బండారుపల్లి విశ్వేశ్వరరావు, వనమా శివ, షేక్ సైదావాలి, మీరవాలి,చింతిరాల బాలు, అక్బర్, పుచ్చకాయల బసవేశ్వర రావు, తిరుమలకొండ నరసింహారావు, గిద్దల వెంకటేశ్వర్లు, ముచ్చు వీరయ్య, షేక్ నాగూర్, చెన్నయ్య, నాగవరపు ప్రసాద్, యంపారాల ఖాసీం, టైలర్ చౌదరి, ఉమర్, ఫరుక్, హనుమంతరావు, సయ్యద్ బాషా, సంజీవరావు, రాయప్ప, రమేష్, సుభాని, గొట్టిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో పన్నుల వాతలు, సంక్షేమ పథకాల కోతలు



గత మూడున్నరేళ్ళ జగన్ రెడ్డి పాలనలో పన్నుల వాతలు, సంక్షేమ పథకాల కోతలకు వ్యతిరేకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నేటి ఉదయం తాడిగడప మున్సిపాలిటీ పరిధి, 38వ వార్డు నందు (కానూరు గ్రామం) నిర్వహించారు. ధరల పెరుగుదలపై కరపత్రాలు పంచుతూ, జగన్ రెడ్డి వైఫల్యాలపై సామాన్య ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర భవితను మార్చేందుకు నారా లోకేష్ పాదయాత్ర 100కి.మీ పూర్తయ్యే సరికే, తాడేపల్లి కోట బీటలు వారుతుందని, పాదయాత్రను అడ్డుకోవడానికి ఎన్నో కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆంక్షలు, ఆటంకాలు విధించకుండా సజావుగా సాగనిస్తే పాదయాత్ర అని, ఆదుకోవాలని చూస్తే జనాగ్రహ సునామీలో కొట్టుకుపోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు అధ్యక్షులు మాదు శోభన్, తాడిగడప మున్సిపల్ టిడిపి అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి అంగిరేకుల మురళి, కృష్ణాజిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వెలగపూడి శంకర బాబు, కృష్ణాజిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ షాహిద్ (బుజ్జి), తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాజకీయ నిరుద్యోగుల్ని, సాక్షిమీడియా తీసేసిన వారిని జగన్ సలహాదారులుగా నియమించాడు. సెటిల్మెంట్లు, దందాలతో ప్రజాధనాన్ని దోపిడి చేస్తున్నారు.

- బొండా ఉమామహేశ్వరరావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు



## యువగళం పాదయాత్రని అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే



జగన్మోహన్ రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించినా సరే లోకేష్ పాదయాత్రని ఆపలేరు నిన్న పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు చేసిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. పాదయాత్ర ఇకనుంచి సజావుగా జరిగేలా చూడాలని డీజీపీని కోరుతా ఉన్నాం చట్టాన్ని ఉల్లంఘించి రాజ్యాంగాన్ని ధిక్కరించి జగన్మోహన్ రెడ్డికి వంత పాడుతున్న పోలీసులని పోలీసులకు ఒకటే చెబుతున్నాం రోజులన్నీ ఒకే లాగా ఉండవు తప్పులు చేస్తే భవిష్యత్తులో చట్టపరమైన చర్యలు తప్పవని. వైసీపీ నేతలకు ఎందుకు అంత భయం? లోకేషన్ చూస్తే ఎందుకు అంత భయం జగన్మోహన్ రెడ్డి మీరేమో ప్రజల వద్దకు రారు వారి గోడు వినిపించుకోరు ప్రజల వద్దకు వెళ్లే ప్రతిపక్ష నేతని పోలీసులతో అడ్డుకుంటున్నారు ఇదేం రాజకీయం దేశం లో ఎంతోమంది రాజకీయ నాయకులు పాదయాత్రలు చేశారు కానీ ఏ ప్రభుత్వం కూడా ఇంత నీచంగా వ్యవహరించలదని ఆయన అన్నారు. గతంలో జగన్ పాదయాత్రలకు అన్ని అనుమతులు ఇచ్చి పాదయాత్ర సజావుగా జరిగేలా చంద్రబాబునాయుడు సహకరించారు. చంద్రబాబునాయుడు కూడా ఇలా వ్యవహరించి ఉంటే జగన్ పాదయాత్ర కాదు కనీసం ఇంట్లోంచి ఒక పాదం కూడా బయట పెట్టేవాడు కాదు నారా లోకేష్ పాదయాత్రకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్ జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయి నిన్న పాదయాత్ర బంగారు పాల్యం చేరుకోగానే విద్యుత్తు నిలిపివేశారు అన్ని అనుమతులు ఉన్నా సరే మూడు వాహనాలు సీజ్ చేశారని. బహిరంగ సభ జరగకుండా చేశారు డీఎస్పీ సుధాకర్ రెడ్డి నాయకత్వంలో పోలీసులు యువగళం వాలెంటైర్లపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ఆయన ఆరోపించారు.

# పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు: ముత్తుముల



ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నారా లోకేష్ గారు చేస్తున్న పాదయాత్రను వైసీపీ ప్రభుత్వం అడ్డుకోవటాన్ని తీవ్రంగా ఖండించారు. లోకేష్ గారు 100 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తేనే ఈ వైసీపీ ప్రభుత్వంలో వణుకు మొదలైందని, పాదయాత్రకు వస్తున్న జనాధారణను చూసి ఓర్చుకోలేని జగన్ రెడ్డి ప్రభుత్వం పాదయాత్రకు అడుగుఅడుగున అడ్డంకులు సృష్టిస్తుందని. నిన్నటికి నిన్న పూతలపాడు నియోజకవర్గంలో కరెంటు తీసివేయటం, వాహనాలను సీజ్ చేయటం, రోడ్డు పై మైకు పెట్టరాదు అంటూ బహిరంగ సభను అడ్డుకొని పోలీసులు అనేక ఇబ్బందులకు గురి చేశారని. యువగళం వాలంటీర్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని. వైసీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డ పెట్టుకొని రాజ్యాంగ వ్యతిరేఖ విధానాలను అవలంబిస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పాదయాత్రలో అలజడి సృష్టిస్తుందని. ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగళం పాదయాత్ర కొనసాగుతుందన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో జగన్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించి ఉంటే జగన్ రెడ్డి పాదయాత్ర చేసేవాడా అని ప్రశ్నించారు. దేశంలో ఎంతో మంది ప్రజాస్వామ్య పద్ధతిలో పాదయాత్రలు చేస్తున్నారని. మన రాష్ట్రంలో మాత్రం వైసీపీ పాలకులు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని ఈ రోజు అడ్డంకులు సృష్టించి ఇబ్బందులు పెట్టిన వారందరూ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

ఈ వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగళం పాదయాత్ర ముందుకు కొనసాగుతుందని, రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజల మద్దతుతో కొనసాగుతున్న యువగళం పాదయాత్రకు అడ్డంకులు సృష్టించాలని చూస్తే టీడీపీ శ్రేణులు, రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతారని. లోకేష్ పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వ పునాదులు కూలిపోవటం ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, తెలుగుయువత పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బోయిలపల్లి కిషోర్, కొమరోలు మండల అధ్యక్షులు బోసేని వెంకటేశ్వర్లు, టీడీపీ సీనియర్ నాయకులు గుంటిక చిన్న కొండయ్య యాదవ్, కాపు నాయకులు ఎలిశెట్టి వెంకటప్ప, మోడీగారి కృష్ణ, బిటీడీపి రాష్ట్ర కార్యదర్శి దూదేకుల దస్తగిరి, రాష్ట వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గర్రె సాయినాథ్, నియోజకవర్గ బోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ రామిరెడ్డి సురేష్ రెడ్డి, రాచర్ల మండల క్లస్టర్ ఇంచార్జ్ మూల వెంకట్రామిరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ టీ.యన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు బొర్రా రాఘవేంద్ర యాదవ్, రాచర్ల మండల తెలుగు యువత అధ్యక్షులు పొంటం కళ్యాణ్ రెడ్డి, కొంగల వీడు గ్రామ పార్టీ అధ్యక్షులు గోళ్ళ విష్ణువర్ధన్ యాదవ్, మేకల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.



పేదల ఆకలి తీర్చేందుకు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో,టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 25వ రోజు కొనసాగుతున్న అన్న కాంటీన్



అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలంలోని కోడూరిప్పాడు గ్రామంలో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల

# స్టేషన్‌లో గందరగోళం

కోటంరెడ్డి పి ఏ చైతన్య వీడియో తీసాడని, ఫోన్ నెలకేసి విరగ్గొట్టి చైతన్యని అదుపులోకి తీసుకున్న సి ఐ నాయక్. దీంతో కాలు బాగలేక విశ్రాంతి తీసుకుంటున్నప్పటికీ తన సతీమణి సంధ్య సహాయంతో పోలీస్ స్టేషన్‌కు చేరుకొని జరిగిన సంఘటనలపై సి ఐ ని టిడిపి సిటి ఇంచార్జ్ కోటంరెడ్డి నిలదీశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ నగరంలో అన్ని స్టేష న్లు ఒక ఎత్తైతే బాలాజీ నగర్ స్టేషన్ సి ఐ ది ప్రత్యేక శైలి అని ఒక సంవత్సరం లోగా తెలుగుదేశం ప్రభు త్వం వస్తుందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇబ్బ ంది పెట్టిన వారి గుర్తు పెట్టుకొని ఉంటామని హెచ్చరిం చారు. ఆక్రమణ ల విషయంలో తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా ఉంటుందని ఎక్కడా ఆక్రమణ జరిగినా అడ్డుకుంటా మని హెచ్చరించారు. అక్రమ నిర్మాణా లకు అడ్డుకుంటే అరెస్టులు చేస్తారా? నెల్లూరులోని బాలాజీనగర్ పోలీస్ స్టేషన్ వద్ద కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. సుమారు కోటిరూపాయల విలువ చేసే స్థలాన్ని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేస్తుం డగా, స్థానిక టీడీపీ నేతలు అడ్డుకున్నారు. ఆక్రమణ దారులకు పోలీసులకు కొమ్ముకాస్తూ.. టీడీపీ నేతలపై ఝులం ప్రదర్శించారు. వారి పట్ల దురుసుగా



ప్రవర్తి స్తూ, సీఐ రాములు నాయక్ టీడీపీ నేతల పట్ల దౌర్జ న్యం ప్రద ర్శించి స్టేషన్‌కు లాక్కెళ్లాడు. సమాచారం తెలుసుకున్న సిటీ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి. ఆరోగ్యం సరిగా లేకపోయినా స్టేషన్‌కు వెళ్లాడు. దీంతో కార్య కర్తలు భారీగా స్టేషన్ కు చేరుకున్నారు. సిటీ ఎమ్మెల్యే అనీల్ చెప్పినట్లు పోలీసులు వ్యవహరిస్తున్నా రని కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనీల్ ఇంట్లో తాబేదార్‌గా పనిచేస్తున్నాడని తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు. కాలువ మీద నిర్మిస్తున్న నిర్మాణాలకు ఆపేం దుకు తమ కార్యకర్తలు ప్రయత్నిస్తే.. వారినే అరెస్టు చేస్తావా అంటూ ఆయన తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. సీఐ హద్దుమీరి ప్రవర్తిస్తున్నాడని మండిపడ్డారు. రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని టీడీపీ నేతల్ని ఇబ్బందులకు గురిచేస్తున్న ఏ ఒక్కరినీ వదలబోమని హెచ్చరిందారు. స్టేషన్‌కు వచ్చిన వారిలో కోటంరెడ్డి సంధ్యారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇన్చార్జలు

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

రవిచంద్రకిశోర్ రెడ్డి అక్రమాలకు సంబంధించిన ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. నంద్యాల గాంధీ చౌక్ వద్దకు వస్తే ఆధారాలను బహిర్గతం చేస్తా... దమ్ముంటే అక్కడకు రావాలి.

- భూమా అఖిలప్రియ





## వైసిపి నేతల గుండెల్లో గుబులు

జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తయినదని, యువగళం పాదయాత్ర 100 కి.మీ. పూర్తయితేనే వైసిపి నేతల గుండెల్లో గుబులు 100 కి.మీ వేగంతో మొదలైందని ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గౌ శ్రీ డా బి వి జయనాగేశ్వర రెడ్డి ఎద్దేవా చేశారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రకు రోజు రోజుకు పెరుగుతున్న ప్రజాదారణ చూసి తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న జగన్మోన్ రెడ్డి కి వారి నాయకులకు ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయని, ఆ భయంతోనే కొందరు అధికారులను అడ్డుపెట్టుకొని పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. గతంలో టిడిపి హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాదయాత్ర చేస్తే అన్ని అనుమతులు ఇచ్చి పాదయాత్ర సజావుగా జరిగేలాగా చూశారని పేర్కొన్నారు. ఆ సమయంలో చంద్రబాబు నాయుడు కూడా మీలాగే ఆలోచన చేసిన ఉంటె జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి ఉండేవారా అని అన్నారు. దేశంలో ఎంతో మంది పాదయాత్రలు చేశారని ఏ ప్రభుత్వం కూడా ఇంత నీచంగా వ్యవహరించలేదని పేర్కొన్నారు.

## సోమందేపల్లి మండల పరిధిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

పెనుకొండ నియోజకవర్గం, సోమందేపల్లి మండల పరిధిలోని పందిపర్తి పంచాయతీ, పందిపర్తి, మంచేపల్లి లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి సత్యసాయి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తులు పూల వర్షంతో పార్థసారథికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ స్థానిక సమస్యలను అడుగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న రచ్చ కట్ట వద్ద పార్థసారథి మాట్లాడుతూ ఈరోజు ఏ గ్రామంలో చూసినా అభివృద్ధి శూన్యంగా మారిందన్నారు వైసీపీ పాలన అంతా దోపిడి దుర్మార్గం అక్రమాలు దౌర్జన్యాలకే పరిమితమయ్యారని విమర్శించారు. టిడిపి హయాంలో బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. అందుకోసం నేడు ఏ గ్రామంలో చూసినా చంద్రబాబు నాయుడుకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం గా చేయడానికి గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేద్దాం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ లో మహిళలు, యువకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్ర అంటే వైసిపికి ఎందుకంత వణుకు?

బంగారుపాళ్యం ఘటనపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం



వైసీపీ నాయకులు, పోలీసులు చేసే తాటాకు చప్పుళ్లకు నారా లోకేష్ అడుగులు ఆగవని, వెనక్కు పడవని.. మరింత ఉత్తేజంగా ముందుకు సాగుతారని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శుక్రవారం, చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యంలో జరిగిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ మీడియాతో మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే సవా లక్ష నిబంధనలు పెట్టారు.. అన్ని అనుమతులు తీసుకుని యాత్ర చేస్తున్నా ఇబ్బందులు పెడుతున్నారంటే.. మీకు ఆయనంటే ఎంత భయమో అర్థమవుతోందని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ.. ఎక్కడా ఎవరికీ ఇబ్బందులు లేకుండా పాదయాత్ర చేస్తున్నప్పటికి పోలీసులు పాదయాత్రను ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ పాదయాత్ర బంగారుపాళ్యం చేరుకోగానే.. విద్యుత్ నిలిపివేశారని, 3 వాహనాలు సీజ్ చేశారన్నారు. పోలీసులు యువగళం వాలంటీర్లను హింసిస్తున్నారని బాధ్యులైన పోలీసులపై డీజీపీ చర్యలు తీసుకోవాలని పరిటాల శ్రీరామ్ డిమాండ్ చేశారు. లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించమని.. పూర్తి బందోబస్తు కల్పిస్తామని సాక్షాత్తూ డీజీపీ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. లోకేష్ సభలు నిలిపివేయడం, మైక్ లాగేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. మైక్ లాగేసినంత మాత్రాన యువగళం గొంతు ఆగిపోదన్న విషయం వైసీపీ నేతలు గుర్తు పెట్టుకోవాలన్నారు. యువగళం పాదయాత్రతో వైసీపీ వెన్నులో వణుకు మొదలయ్యిందన్నారు. అందుకే ఇలా పోలీసుల ద్వారా అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. బంగారుపాళ్యంలో డీఎస్పీ సుధాకర్ రెడ్డి వైసీపీకి తొత్తుగా వ్యవహరిస్తూ.. మా కార్యకర్తలపై దాడులు చేశారన్నారు. ఎవరో చెప్పిన మాటలు విని డీఎస్పీ లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తే న్యాయస్థానంలో దోషిగా నిలబడక తప్పదని హెచ్చరించారు. పోలీసులంటే తమకు గౌరవం ఉందని.. కానీ వారు వేసుకున్న యూనిఫాంకి గౌరవం ఇవ్వకుండా వైసీపీ నేతలు చెప్పినట్టు నడుచుకుంటున్నారని ఆరోపించారు. లోకేష్ పాదయాత్ర వంద కిలోమీటర్లకే ఇంత చేస్తుంటే.. ఇక 4వేల కిలోమీటర్లకు చేరుకుంటే మీ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చన్నారు.

## భూ కబ్జాలపై నోరు విప్పాలి



డోన్ నియోజకవర్గంలో బుగ్గన అనుచరగణం భూ కబ్జాలకు పాల్పడుతున్నారని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు, మీ అధికారులకు గత సంవత్సరం నుండి మేము ఎంత మొర్రపెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు మీరు భూకబ్జాల గురించి మౌనంగా ఉండటం జరిగిందని మీ వైసీపీ కి సంబంధించిన కార్యకర్తనే మీడియా సమక్షంలో మీ వైసిపి నాయకులే భూకబ్జా చేసి ల్యాండ్ ను స్వాధీనపరుచుకున్నారని నాకు రక్షణ కరువైందని ఆవేదన చెందిన కూడా నీలో చలనం లేదు. మీ వైసిపి నాయకులకే రక్షణ లేనపుడు, డోన్ నియోజకవర్గ ప్రజలకు ఏమి రక్షిస్తావు కల్పిస్తావు బుగ్గన అంటూ యెద్దేవా చేశారు. భూమి పూజలు చేయడం కాదూ... మీ నాయకులు అధికారులు కలిసి చేస్తున్నటువంటి భూకబ్జాలపై స్పందించకుండా ఉన్నావంటే ఆ నలుగురు రెడ్డి నాయకుల కనుసందల్లో జరుగుతున్నటువంటి అక్రమ భూకబ్జాలతో పాటు డోన్ నియోజకవర్గం లో లిక్కర్ ,మట్కా గంజాయి మొదలగు అసాంఘిక కార్యకలాపాలకు నీ కార్యాలయమే అడ్డగా మారింది. ఇకనైనా ఈ భూకబ్జాల పై స్పందించకపోతే మీకు మీ అధికారులకు భవిష్యత్తులో మీ నాయకులు స్వాధీన పరుచుకున్న కూడా తెలుగుదేశం పార్టీ వచ్చిన తక్షణమే ఎన్ క్వరీ వేసి భూమిని కోల్పోయిన వారికి వారి భూములు చెందేతట్లు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని డోన్ నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తున్నాము. కానీ తప్పు చేసిన మీ నాయకులైన మీరైనా మీ అధికారులైన తెలుగుదేశం పార్టీ ఎవరిని ఉపేక్షించదని ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు.

## శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

రబీ సీజన్లో బుడ్డ సెనగ పంటలు నూర్పిళ్ళు పూర్తిచేసుకుని కొనుగోలు చేసేవారు లేక రైతులు పొలాల్లోనే బుడ్డ సెనగ కుప్పల వద్ద జాగారం చేస్తున్నారు.నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం తక్షణం కనీస మద్దతు ధరలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 800 మంది పైబడి వ్యవసాయ సలహాదారులు ఉన్నప్పటికీ మరి వీరందరికీ కనిపించడం లేదా రైతు నష్టము కష్టము ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుకు సంబంధించిన బుడ్డ సెనగ నిల్వలను అన్నింటిని కొనుగోలు చేసి మీ నిబద్ధతను నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, మండల తెలుగుయువత అధ్యక్షులు ఎర్రబల్లి సుబ్బారెడ్డి, మండల తెలుగు యువత రైతు అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రముఖగాయని వాణీజయరామ్ గారి హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురి చేసింది. 14 భాషల్లో 10వేలకు పైగా పాటలు పాడిన ఆ గొంతు మూగబోవడం చిత్రపరిశ్రమకు తీరని లోటు.

- నారా లోకేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## తారకరత్న త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండల పరిధిలోని మానేపల్లి సమీపంలో ఉన్నటువంటి జగిరెడ్డిపల్లి అంజనేయస్వామి దేవాలయంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ మరియు టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం టిడిపి మండల కన్వీనర్ జయప్ప అధ్యక్షతన తారకరత్న ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని, మళ్లీ ఆయన యువగళం పాదయాత్రలో పాల్గొనాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో సదాశివ రెడ్డి, మూర్తి, ప్రకాష్, సిరివరం మూర్తి, రఘు, ప్రభు, సంతోష్, మధు, సతీష్, పాల్గొన్నారు.

## పార్థసారథి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, సోమందేపల్లి మండలం, వందివర్తి గ్రామములో టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బి. కె. పార్థసారథి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పై కేసు నమోదు



చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో చేపట్టిన పాదయాత్రలో నిబంధనల ఉల్లంఘన, విధులకు ఆటంకం కల్గించారంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహా ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో లోకేష్‌తో పాటు అమర్నాథ్ రెడ్డి, దీపక్ రెడ్డి, పులవర్తి నాని, జయప్రకాశ్, జగదీశ్ మరికొందరిపై కేసులు నమోదు చేశారు. పలమనేరు సీఐ అశోక్ కుమార్, బంగారుపాళ్యం ఎస్సై మల్లికార్జున రెడ్డి వీరిపై ఫిర్యాదు చేశారు.

యువగళం పాదయాత్ర

# సెల్ఫీ కోసం ఎగబడ్డ యువత






నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 9వ రోజు బంగారుపాళ్యం మండలం, బోయకొండ వద్ద సెల్ఫీ విత్ లోకేశ్‌తో శనివారం ప్రారంభమైంది.
అనంతరం లోకేష్ బాబుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు అట్టహాసంగా స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో లోకేష్ బాబుతో ప్రజలు సెల్ఫీకి ఎగబడ్డారు. పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో 9 వ రోజు నారా లోకేష్ పాదయాత్ర శనివారం జరుగుతోంది. నారా లోకేష్ కు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నారు. నారా లోకేష్ పాదయాత్రలో పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంభ కుప్పం క్రాస్ వద్ద నారా లోకేష్ కు శనివారం తెలుగుదేశం పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. మహిళలు నారా లోకేష్ కు హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రజలను నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. పాదయాత్రలో పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని, లోకేశ్‌కు స్వాగతం పలికారు.

## తుని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా యనమల దివ్య



తెలుగుదేశం పార్టీ తుని నియోజకవర్గ ఇన్చార్జిగా యనమల రామకృష్ణుడు కుమార్తె యనమల దివ్య నియమితులయ్యారు. రామకృష్ణుడు సోదరుడు యనమల కృష్ణుడు 2014 , 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇన్చార్జిగా యనమల దివ్య ను నియమించినట్లు పార్టీ అధ్యక్షులు కే అచ్చె నాయుడు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. యనమల దివ్య బి ఈ ఎంబీఏ చదువుకున్నారు. భర్త చావలి వెంకట గోపీనాథ్ కర్ణాటక లోని ఇన్ కమ్ టాక్స్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ఎమ్మెల్యే పై మండిపడిన టిడిపి నేతలు

పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ డెబిట్‌కి అమర్నాథ్ రెడ్డి అవసరం లేదు తెలుగుదేశం పార్టీ నాయకులు చాలనీ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ రంగనాథ్ అన్నారు. శనివారం వికోటలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మేము నిరూపిస్తాం, గత మూడు సంవత్సరాల్లో ఎమ్మెల్యే వెంకటే గౌడ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నిరూపిస్తారా అని టీడీపీ ప్రెసిడెంట్ రంగనాథ్ సవాల్ విసిరారు. నియోజకవర్గంలోని స్థాయి ఏంటో ప్రజలే తెలుసుకున్నారు సొంత మండలానికి అభివృద్ధి చేస్తావ్ అనుకున్నాం మూడున్నర సంవత్సరం అభివృద్ధి శూన్యం అని అన్నారు.

## నెల్లిమర్ల టిడిపి ఇన్‌చార్జ్‌గా బంగార్రాజు



నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా భోగాపురం మాజీ ఎంపీపీ, రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజుని నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్చిగా కర్రోతు బంగార్రాజుని నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్చి పదవి కోసం మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామినాయుడు కుటుంబ సభ్యులు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, నెల్లిమర్ల మండల టిడిపి అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ ఆశించారు. అన్ని పరిశీలించి అధిష్టానం ఇన్చార్చి బాధ్యతలు కర్రోతు బంగార్రాజుకి అప్పగించింది. ప్రతి ఎన్నికలలో ఆరునెలలు ముందు అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ప్రకటించేది ఈసారి ఎన్నికలకు ఏడాది ముందే ఇన్చార్చిని నియమించడం కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును తన నివాసంలో శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికలలో విజయం సాధించడానికి పార్టీని మరింత బలోపేతం చేయాలని చంద్రబాబు సూచించినట్లు తెలిపారు ఆయనతోపాటు ఆముదాలవలస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పొన్నాడ ప్రభాకర్ ఉన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

1976



అభిషేక్ బచ్చన్ జన్మదినం. ప్రముఖ బాలీవుడ్ నటుడు, నిర్మాత, నేపథ్య గాయకుడు. అమితాబ్ బచ్చన్, జయబచ్చన్‌ల కుమారుడు.




ఆదివారం, 5 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



### శత దినోత్సవాల రారాజు

33 సంవత్సరాలు వరుసగా శతదినోత్సవ చిత్రాలు కలిగిన ఏకైక హీరో శ్రీ నందమూరి తారక రామారావుగారు మాత్రమే. ఇతరులెవ్వరికీ సాధ్యం కాని, సాధించలేని అరుదైన రికార్డ్ ఇది.

- టి.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## టీచర్లపై ఇంకా కక్ష తీరలేదా?

ముఖ్యమంత్రి జగన్‌కు టీచర్లపై ఇంకా కక్ష తీరినట్టు లేదు. ఇప్పటివరకు రకరకాలుగా వారిని వేధించిన జగన్ పూర్తిగా వారిని వదిలిపెట్టలేదు. బైజూస్ పేరిట టీచర్లపై మోపి తమాషా చూస్తున్నట్టుంది. తాము చెప్పినట్టు చెయ్యకపోతే చర్యలు తీసుసుకుంటామని హెచ్చరికలు మీద హెచ్చరికలు చేస్తున్నారు. ఇప్పటికే రకరకాల యాప్‌లతో బోధనేతర పనులు భారంగా మారాయని టీచర్లు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పుడు కొత్తగా బైజ్యూస్ ట్యాబ్ వారి కష్టాల జాబితాలో చేరింది. బైజూస్ చూసి ట్యాబ్‌ల వల్ల టేబుల్ టాబ్‌లు ఇచ్చే సమయంలో ఆప్షనల్ గా మాత్రమే ఉంటుందని చెప్పిన అధికారులు ఇప్పుడు తప్పనిసరి చేశారు. అంతే కాదు రోజు ట్యాబ్ వినియోగించాలని కొత్త నిబంధనలు పెట్టడం వల్ల టీచర్లపై మరింత భారం పెరిగిందని చెప్పాలి. విద్యార్థులు ఎంతసేపు వినియోగించారో పరిశీలించి దానిని హాజరు యాప్‌లో నమోదు చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆ వివరాలు నమోదు చేయని టీచర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. దీనితో ఇదెక్కడి తలనొప్పి అంటూ టీచర్లు వాపోతున్నారు. ఎనిమిదో తరగతి చదివే 4.5 9 లక్షల మంది విద్యార్థులకు 59 వేల మంది టీచర్లకు ఇటీవల టాబ్‌లు ఇచ్చారు. రోజు టీచర్లు చెప్పే పాఠాలతో పాటు అదనంగా నేర్చుకునేందుకు ఇవి ఉపయోగపడతాయని వాటిని ఇచ్చే సమయంలో చెప్పారు. అలాగే బోధనలో ఇతర విషయాలు తెలుసుకునేందుకు టీచర్లు కూడా వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని ఉపాధ్యాయులకు చెప్పారు. ఇప్పుడేమో విద్యార్థులు తప్పనిసరిగా గంట సేపు ఆ ట్యాబ్లు వినియోగించాలని, ఆ బాధ్యతను టీచర్లు తీసుకోవాలని సెలవు ఇవ్వడంతో ఇప్పటికే ఎన్నో పనులు నిర్వహిస్తూ పాఠాలు చెప్పే సమయం లేకుండా పోతుంటే, ఇప్పుడు మరో బండ తమపై పడేశారని టీచర్లు ఆవేదన చెందుతున్నారు. టీచర్ల మీద అనేక రకాల బాధ్యతలు మోపడంతో వారు ఒత్తిడికి గురవుతున్నారు. వారు ఇప్పటికే రోజులో ఆరు నుంచి ఏడు పిరియడ్లు బోధిస్తున్నామని, ఇంకా ట్యాబ్లు చూసేదెప్పుడని వాపోతున్నారు. పాఠశాల ముఖ్య కార్యదర్శి ఇటీవల జిల్లాల్లో పర్యటించినప్పుడు సిలబస్ పూర్తి కాని విషయంపై టీచర్లను నిలదీశారు. ప్రభుత్వం సకాలంలో పాఠ్య పుస్తకాలు ఇవ్వకుండా సిలబస్ పూర్తి చేయాలంటే ఎలా కుదురుతుందని టీచర్లు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే బాత్రూంలు, మధ్యాహ్న భోజనం, నాడు- నేడు హాజరు, పాఠ్య ప్రణాళికల యాప్ లతో సతమతమవుతుంటే ఇప్పుడు బైజూస్ బాగా టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జగన్ సర్కారు తీరు చూస్తుంటే మరిన్ని యాప్‌లు తీసుకొచ్చి వేధించడమే లక్ష్యంగా చేసుకుంటుందేమోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## జగన్ తీరు వైకాపాలో ముసలం ప్రారంభం !




డా.ఎన్ బి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి

ఏనుగు తనపై తానే చెత్త వేసుకుంటుంది. పాము తన పిల్లల్ని తానే తింటుంది. అధికార మధం, అహంకారం తలకెక్కితే అయిన వారు దూరమవుతారు. పోగాలము దాపురించిన వారు హితుల మాట వినరు. మితిమీరిన అణచివేత తిరుగుబాటుకు మూలం అవుతుంది. ఇవన్నీ ప్రజలు చెప్పుకునే సామెతలు, చరిత్ర చెప్పిన సత్యాలు . సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి విషయంలో మూడున్నర ఏళ్లకే ఇవన్నీ ప్రారంభం అయ్యాయి. ఆయన స్వార్థం, అహంకారం వల్ల తల్లి విజయమ్మ, చెల్లి షర్మిల తనకు దూరమయ్యారు. వారు తెలంగాణా రాజకీయాలపై దృష్టి పెట్టారు. తన బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తన చుట్టు ఉన్నవారు ఇరుక్కు పోతున్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి సిబిఐ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆయన ఫోన్ కాల్ డేటా ఆధారంగా సీఎం సతీమణి భారతి పిఏ నవీన్ కు నోటీసు ఇచ్చారు. ఆకలికి తీగ లాగితే డొంక కదలినట్టు ఆ పాపం జగన్ చేతులకు అంటే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ముందు జాగ్రత్తగా ఈ కేసులో జగన్ ను ఇరికించే కుట్ర జరుగుతున్నదని ఆరోపిస్తున్నారు. గత ఎన్నికల్లో జగన్ వెంట నిలిచిన పలు వర్గాలు ఒక్కరొక్కరుగా ఆయనకు దూరమవుతున్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు, మహిళలు, బలహీన వర్గాలు జగన్ పై విమర్శలు సంధిస్తున్నారు. ఆకరికి ఆయన నమ్ముకున్న స్వంత రెడ్డి సామాజిక వర్గం ఎమ్మెల్యేల నుంచే తిరుగుబాటు ప్రారంభం అయ్యింది. కష్ట కాలంలో జగన్ వెంట నడిచిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుమానం ఉన్న చోట ఉండలేనని ధ్వజం ఎత్తారు. తన ఫోన్ ట్యాపింగ్ వెనుక జగన్ హస్తం ఉందని ఆరోపిస్తున్నారు. ఆయనపై మంత్రులు కాకాని గోవర్ధన్ రెడ్డి, మేరుగ నాగార్జున తీవ్ర స్థాయిలో ప్రతి విమర్శలు చేస్తున్నారు. నోరు అదుపులో పెట్టుకోక పోతే బండికి కట్టి లాక్కు పోతానని కడపకు చెందిన బోరుగడ్డ అనిల్ కోటంరెడ్డిని బెదిరించారు. కార్పొరేటర్ విజయ భాస్కర్ రెడ్డి కోటంరెడ్డి తనను బెదిరిస్తున్నారని తప్పుడు కేసు పెట్టారు. ఒకప్పుడు జగన్ కోసం ఎన్నో కష్టాలకు ఓర్చిన కోటంరెడ్డి బెదిరింపులు, అక్రమ కేసులు ఎదుర్కొనే పరిస్థితులు వచ్చాయి. మరో ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి కూడా గత కొంతకాలంగా అసమ్మతి గళం విప్పుతున్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు జగన్ వెంట ఉన్న ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తదితరులు తమకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు లేదన్న అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించడం ఆయన ఆవేదనకు తార్కాణం. అంటే తన సామాజిక వర్గానికి చెందిన వారే జగన్ తీరును వ్యతిరేకిస్తున్నారని స్పష్టం అవుతున్నది. రాజధాని అంశంలో జగన్ నిలకడ లేని స్థితి వల్ల రాయలసీమలో వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"యువగళం స్పందనకు తాడేపల్లిప్యాలెస్ వణుకుతుంది అందుకే దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. పాదయాత్రకు అడ్డంకులు సృష్టించిన ప్రభుత్వమే లోకేశ్, టిడిపి నేతలపై తప్పుడుకేసులు పెట్టడం దుర్మార్గం.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## వైసిపి వెన్నులో వణుకు మొదలైంది

### బోండా ఉమామహేశ్వరరావు



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్ర శాంతియుతంగా ముందస్తుల అనుమతులతో సాగుతోందని, అయినప్పటికి పోలీసులు పాదయాత్రను ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుంటున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. బంగారుపాళ్యం ఘటనపై స్పందించిన ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రతో వైసిపి వెన్నులో వణుకు మొదలయ్యిందన్నారు. సీఎం జగన్ అవినీతి పాలనలో నాశనమైపోయామని లోకేష్‌కు అన్ని వర్గాల ప్రజలు చెప్పుకుంటున్నారని అన్నారు. డీఎస్పీ సుధాకర్ రెడ్డి చట్ట ఉల్లంఘణకు పాల్పడుతున్నారని, ఎవరో చెప్పిన మాటలు విని డీఎస్పీ లోకేష పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తే న్యాయస్థానంలో దోషిగా నిలబడక తప్పదని హెచ్చరించారు. చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించారు.

లోకేశ్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించమని, పూర్తి బందోబస్తు కల్పిస్తామని డీజీపీ చెప్పారని, కానీ అమలు చేయడం లేదని బోండా ఉమ అన్నారు. లోకేష్ సభలు నిలిపివేయడం, మైక్ లాగేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. మైక్ లాగేసినంత మాత్రాన యువగళం గొంతు ఆగిపోదన్న విషయం డీజీపీ, వైసిపి గుర్తుపెట్టుకోవాలన్నారు. 'డీఎస్పీ.. నీకు జీతం ఇచ్చేది వైసీపీ పార్టీ కాదని.. ప్రజల పన్నుల నుంచి ప్రభుత్వం ఇస్తోందన్నారు' పాదయాత్ర చేసే వారిపై 307 హత్యాయత్నం కేసులు నమోదు చేస్తారా? అంటూ సుధాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్పీ నీకు 307 సెక్షన్ తెలుసా?.. జగన్ పాదయాత్ర సమయంలో టీడీపీ ప్రభుత్వం ఒక్క కేసు అయినా నమోదు చేసిందా? అని బోండా ఉమ ప్రశ్నించారు. కేసులు నమోదు చేస్తేనో... ప్రచార రథం... సీజ్ చేస్తేనో... మైక్ కట్ చేస్తేనో.. యువగళం పాదయాత్ర ఆగదని అన్నారు. వివేకా హత్య కేసు సీబిఐ విచారణ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు వైసీపీ డైవర్షన్ పాల్ ట్రిక్స్ చేస్తోందని విమర్శించారు. కడప జైలులో విచారణ పూర్తవగానే నవీన్, కృష్ణమోహన్ రెడ్డిని సీయస్ జవహర్ రెడ్డి కారు ఎక్కించుకొని తీసుకు వెళ్లడం సిగ్గుచేటన్నారు. సీబిఐ విచారణ పులివెందుల నుంచి తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుకోవడంతో సీఎం జగన్‌కు చెమటలు పడుతున్నాయన్నారు.

జగన్ ప్రభుత్వం కింది స్థాయి పోలీస్ సిబ్బందిపై కక్ష సాధింపుగా వ్యవహరిస్తోందని బోండా ఉమ అన్నారు. వాళ్లకు రావాల్సిన బెన్ఫిట్స్ అడగడం తప్పా?.. పోలీసులకు వారి సర్వీస్ ప్రకారం రావాల్సినవి కోరడం తప్పా? అని ప్రశ్నించారు. లోకేష్ పోలీసుల సమస్యలపై గళం విప్పుతున్నారని.. వైసీపీ అరాచకం, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై గవర్నర్‌కు వివరిస్తామన్నారు. అలాగే ఢిల్లీ వెళ్లి కేంద్రహోం సెక్రటరీకి, ఢిల్లీ పెద్దలకు ఫిర్యాదు చేస్తామని బోండా ఉమ స్పష్టం చేశారు.

## జరగనిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే యుద్ధమే

### చింతకాయల విజయ్



ఆంక్షల పేరుతో నారా లోకేష్ గారి పాదయత్రని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేటి పాలకులు ఎంత మంది ఎన్ని సార్లు పాదయాత్రలు చేశారో గుర్తుపెట్టుకోవాలన్నారు.

మైక్ పట్టుకుంటే భయం.. సభ పెడితే భయం.. సౌండ్ వాహనాన్ని సీజ్ చేయడం వంటి హీనమైన చర్యలు బహుశా బ్రిటీష్ కూడా చేసి ఉండరని అన్నారు. 10 వేల మందిని అడ్డుకుంటే లక్ష మంది వెంట నడుస్తాము.. లక్ష మందిని అడ్డుకుంటే 70 లక్షల మంది తెలుగుదేశం కార్యకర్తలం రక్షణ కవచంగా యువనేతని ముందుకు తీసుకెళతామని హెచ్చరించారు. జరగనిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే యుద్ధం.. ఏది కావాలో తేల్చుకోండి .. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇకనైనా ఇటువంటి పిరికి పంద చర్యలని మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వైసిపి తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు

### అచ్చెన్నాయుడు



వైసిపి పోలీసుల సహాయంతో టిడిపి నేతలపై అక్రమ కేసుల విషయంలో భయపడేదే లేదని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహా ఆరుగురు టిడిపి నేతలపై పోలీసులు అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇదో పిరికిపందచర్య. నారా లోకేష్ అడుగు బయటపెట్టినా, మైక్ పట్టుకున్నా , బహిరంగ సభ పెట్టినా వైసీపీ నేతల్లో వణుకు పుడుతోందన్నారు. జగన్ అరాచక పాలన, వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను యువగళం పాదయాత్ర ద్వారా క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంతో ఇలాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి సమాధి కడుతున్నారు. జగన్ పాలనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం,విమర్శించడం నేరంగా మారిందన్నారు. పాలన చేతకాక ప్రత్యర్థులపై అక్రమ కేసులు పెట్టి డైవర్షన్ రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ప్రతి పక్షాలను అణది వేస్తున్నారు. నాలుక గీసుకోవడానికి కూడా పనికిరాని జీవో-01ను అడ్డుపెట్టుకుని కొంతమంది పోలీసులు జగన్‌కి పాలేరుల్లా వ్యవహరిస్తున్నారు. పలమనేరులో బహిరంగ సభకు వేలాదిగా జనం పోటెత్తడం చూసి జగన్ కు గుండెపోటు వచ్చినంత పని అయ్యింది. వెంటనే డిఎస్పీతో ప్రచార రథాన్ని సీజ్ చేయాలని ఆదేశించారు. జగన్ తాటాకు చప్పుళ్లకు భయపడం. ఇటువంటి తాల తోకా లేని కేసులు మా నేతల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయలేవు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మా పోరాటం ఆగదని హెచ్చరించారు.

## పోలీసులపై చర్యలు తీసుకోవాలి

### బంగారుపాళ్యం ఘటనపై డిజిపికి లేఖ రాసిన వర్లరామయ్య



బంగారుపాళ్యంలో చోటు చేసుకున్న పరిణామాలపై టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య రాష్ట్ర డీజీపీ కి లేఖ రాశారు. లోకేష్ పాదయాత్రలో డీజీపీ నిర్దేశించినట్లు.. పోలీసులు పనిచేయడం లేదని ఆయన ఫిర్యాదు చేశారు. లోకేష్ పాదయాత్ర బంగారుపాళ్యం చేరుకోగానే.. విద్యుత్ నిలిపివేశారని, 3 వాహనాలు సీజ్ చేశారన్నారు. కొందరు అధికారులు, పోలీసులు కుమ్మక్కై.. లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, పోలీసులు యువగళం వాలంటీర్లను హింసిస్తున్నారని బాధ్యులైన పోలీసులపై డీజీపీ చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య ఆ లేఖలో పేర్కొన్నారు.

కాగా నిన్న బంగారుపాళ్యంలో జరిగిన లోకేష్ పాదయాత్రలో మూడు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. సౌండ్ సిస్టం వాహనం, ప్రచార రథం, వీడియో కవరేజ్‌కు ఏర్పాటు చేసిన లైవ్ వెహికల్‌లను సీజ్ చేశారు. ఆ వాహనాలను గంగవరం రూరల్ సబ్ డివిజన్ కార్యాలయానికి పోలీసులు తరలించారు. దీంతో ప్రచారానికి టిడిపి శ్రేణులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రచారంలో పాదయాత్రలో ఇలాంటి మైకులు వాడకూడదు అంటూ పోలీసులు ఆంక్షలు పెడుతున్నారు. పోలీసులు తీరుపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఓటమి భయంతోనే పాదయాత్రను అడ్డుకుంటున్నారు

### గుమ్మడి సంధ్యారాణి



నారా లోకేష్ పాదయాత్రకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి తాడేపల్లి ప్యాలస్‌లో ఉన్న జగన్‌కి ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శనివారం ఆమె సాలూరులో విలేకర్లతో మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రను అడుగడుగున అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. బంగారుపాళ్యం చేరుకోగానే విద్యుత్ నిలిపివేశారని, అన్ని అనుమతులు ఉన్నా సరే మూడు వాహనాలు సీజ్ చేశారన్నారు. డీఎస్పీ సుధాకర్ రెడ్డి నాయకత్వంలో పోలీసులు యువగళం వాలంటీర్లపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని పేర్కొన్నారు. ఎస్సై, కానిస్టేబుల్‌లలో ఏ ఒక్కరికి నేమ్ బ్యాడ్జ్ లేదన్నారు. పలమనేరు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి.. గజేంద్ర అనే యువగళం వాలంటీర్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని మండిపడ్డారు. ఇప్పుడతను ఆసుపత్రిలో చావు బతుకులతో కొట్టుమిట్టాడుతున్నారు. టీడీపీ కార్యకర్తలపై చేయి చేసుకుంటే ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

భారత్‌లో తృణధాన్యాల ట్రెండ్ నడుస్తోంది. ఈ సారి మిల్లెట్స్‌తో రోటీ ట్రై చేయాలని సూచించారు. ఐక్యరాజ్యసమితి తృణధాన్యాల సంవత్సరం జరుపుకుంటున్న వేళ గేట్స్‌కు ఇచ్చిన సలహా.

- నరేంద్రమోదీ, ప్రధానమంత్రి



# మనీలాండరింగ్ కేసులో రాహుల్ సన్నిహితుడి విచారణ





న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సన్నిహితుడు అలంకార్ సవాయ్ వాంగ్మూలాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించింది. ఇటీవల గుజరాత్‌లో టీఎంసీ అధికార ప్రతినిధి సాకేత్ గోఖలేను అరెస్టు చేసిందని అధికారులు తెలిపారు. సవాయ్‌ను ప్రశ్నించిన తరువాత ఈ వారం ప్రారంభంలో మూడు రోజుల పాటు అహ్మదాబాద్‌లో గోఖలేను కూడా విచారించారు. మాజీ బ్యాంకర్, సవాయ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడైన రాహుల్‌కు సన్నిహిత సహాయకుడిగా ప్రాముఖ్యత పొందాడు. అతని పరిశోధనా బృందానికి నాయకత్వం వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రౌడ్ ఫండింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిధుల సేకరణలో ఆర్థిక అవకతవకలకు సంబంధించి గుజరాత్ పోలీసుల కస్టడీలో ఉన్న 35 ఏళ్ల గోఖలేను జనవరి 25న అరెస్టు చేసిన తర్వాత ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ సవాయ్‌ను పిలిపించింది. గోఖలే రిమాండ్‌ను కోరుతూ అహ్మదాబాద్ కోర్టును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆశ్రయించింది. ఆయన బ్యాంకు ఖాతాలో సంవత్సరం పాటు నగదు రూపంలో జమ అయిన రూ. 23.54 లక్షల గురించి అడిగినప్పుడు, గోఖలే ఏజెన్సీకి చెప్పారు "ఈ మొత్తం సోషల్ మీడియా పని చేసినందుకు లభించిన పారితోషికమని, అంతేగాక అలంకార్ సవాయ్ నగదు రూపంలో అందించారని తెలిపాడు. సవాయ్ తనకు నగదు రూపంలో ఎందుకు చెల్లించారని అడగ్గా, ఈ ప్రశ్నకు సవాయ్ మాత్రమే సమాధానం చెప్పగలరని గోఖలే పేర్కొన్నారని ఈడీ తన రిమాండ్ పేపర్‌లో కోర్టుకు తెలిపింది. "ఇంకా సోషల్ మీడియా పనికి సంబంధించి అలంకార్ సవాయ్‌తో ఏదైనా రాతపూర్వక ఒప్పందానికి సంబంధించి అడిగినప్పుడు అది అలంకార్ సవాయ్‌తో మౌఖిక ఒప్పందం మాత్రమేనని అతను చెప్పా"డని ఏజెన్సీ తెలిపింది. గోఖలే తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) సభ్యుడిగా ఉన్నప్పుడు ఈ నగదు డిపాజిట్లను స్వీకరించారని ఈడీ ఆరోపించింది. ఈ ఉదంతాల గురించి సవాయ్‌ను ప్రశ్నించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారని తెలిసింది. సవాయ్ ఎలాంటి నగదు చెల్లింపులు చేయలేదని తిరస్కరించినప్పటికీ, గోఖలే చెప్పినట్లుగా ఫండ్ జాడను వెలికి తీసేందుకు ఇద్దరినీ ప్రశ్నించామని అధికార వర్గాలు తెలిపాయి. క్రౌడ్ ఫండింగ్ ద్వారా సేకరించిన డబ్బును దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై ఆ రాష్ట్ర పోలీసులు గత ఏడాది డిసెంబర్‌లో ఢిల్లీ నుంచి గోఖలేను అరెస్టు చేశారు.

## బాల్య వివాహాలపై అణచివేత అసోంలో 139 మంది అరెస్టు

డిస్పూర్: అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ ఆదేశాల మేరకు రాష్ట్ర పోలీసులు బాల్య వివాహాలపై దృష్టి పెట్టారు. రాష్ట్రవ్యాప్త అణిచివేతలో భాగంగా బిస్వనాథ్ జిల్లాలో 139 మందిని అరెస్టు చేశారు. "మేము ఇప్పటివరకు 139 మందిని అరెస్టు చేసాం. వివిధ పోలీస్ స్టేషన్లలో బాల్య వివాహాలకు సంబంధించి 97 కేసులు నమోద.య్యాయి. 139 మందిలో 23 మందిని సూటియా పోలీస్ స్టేషన్ పరిధిలో 24 మందిని, బిస్వనాథ్ చారియాలీ సదర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 24 మందిని, జింజియా పోలీస్ స్టేషన్ పరిధిలో 20 మందిని అరెస్టు చేశాము. 30 మదిని బెహాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో, 9 హెలెమ్ పరిధిలో, 33 గోహ్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నా"యని బిస్వనాథ్ ఎస్పీ నవీన్ సింగ్ తెలిపారు.

## కర్ణాటక బిజేపి ఇంఛార్జ్‌గా ధర్మేంద్ర ప్రదాన్

న్యూఢిల్లీ: త్వరలో జరగనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇంచార్జ్‌గా బీజేపీ శనివారం నియమించింది. ఏప్రిల్-మేలో జరిగే ఎన్నికల కోసం అధికార పక్షం, ప్రతిపక్ష కాంగ్రెస్ రెండూ తీవ్రంగా ప్రజాక్షేసుల కోసం ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం తమిళనాడు బీజేపీ యూనిట్ అధ్యక్షుడు కె. అన్నామలై కో-ఇంఛార్జిగా వ్యవహరిస్తారు. అనుభవజ్ఞుడైన ఆర్గనైజేషన్ మ్యాన్ అయిన ప్రధాన్‌కు గత ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సహా పార్టీని పెద్ద మెజారిటీతో అధికారాన్ని నిలుపుకున్న అనేక ఎన్నికలను నిర్వహించే చరిత్ర ఉంది. ఆయన పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి. 2013లో బిహార్, ఉత్తరాఖండ్, జార్ఖండ్, కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఇంఛార్జ్‌గా పాల్గొన్నారు. 2015, 2018లో వరుసగా అసోం, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా కూడా ఉన్నారు. నైపుణ్యం కలిగిన రాజకీయ నాయకుడు.

## వాసిద్ ఖాన్ అరెస్టు

భోపాల్ : షియోపూర్ నివాసి అయిన పీఎఫ్‌ఐ సభ్యుడు వాసిద్ ఖాన్ (26)ను ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి) సెక్షన్‌లు 121 ఎ (ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేయడానికి కుట్ర), 153 బి (జాతీయ సమైక్యతకు విఘాతం కలిగించే వాదనలు), 120 బి (నేరపూరిత కుట్ర) కింద అరెస్టు చేశారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టంలోని నిబంధనలు" అని అధికారి తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్రలు చేయడం, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడ్డారనే అభియోగంపై మధ్య ప్రదేశ్ పోలీసులు ఇప్పుడు నిషేధించిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్‌ఐ) కార్యకర్తను భోపాల్‌లో అరెస్టు చేసినట్లు ఒక అధికారి తెలిపారు. గత ఏడాది రాష్ట్ర పోలీసు స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) నమోదు చేసిన కేసుకు సంబంధించి శుక్రవారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

## సిక్కు సైనికుల హెల్మెట్ల ధారణకు ఎస్‌జీపీసీ వ్యతిరేకం

అమృతసర్: సిక్కు సైనికులకు బాలిస్టిక్ హెల్మెట్‌లను ప్రవేశపెట్టే చర్యను శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ (ఎస్‌జీపీసీ) తీవ్రంగా వ్యతిరేకించింది. సిక్కుల అత్యున్నత మత సంస్థ అయిన ఎస్‌జీపీసీ ప్రతినిధి బృందం ఈ సమస్యపై చర్చించేందుకు జాతీయ మైనారిటీల కమిషన్ (ఎన్‌సీఎం) చీఫ్‌ని కలిసింది. సిక్కు గుర్తింపు విషయంలో ఎలాంటి జోక్యాన్ని సహించబోమని ఎస్‌జీపీసీ ప్రతినిధి బృందం స్పష్టంచేసింది. అందువల్ల సిక్కు సైనికులు హెల్మెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించరాదని వారు తెలిపారు. సిక్కు సైనికుల కోసం బాలిస్టిక్ హెల్మెట్లను ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. న్యూఢిల్లీలోని ఎన్‌సీఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశానికి



ఎస్‌జీపీసీ ప్రతినిధి బృందం హాజరయ్యారు. ప్రతినిధి బృందంలో ఎస్‌జీపీసీ ప్రధాన కార్యదర్శి గుర్చరణ్ సింగ్ గ్రేవాల్, సభ్యుడు రఘుబీర్ సింగ్ సహారన్ మజ్రా ఉన్నారు. సిక్కు సైనికులు హెల్మెట్లు ధరించాలని ప్రభుత్వం నివేదించిన ప్రతిపాదనపై ఎన్‌సిఎం చైర్‌పర్సన్ ఇక్బాల్ సింగ్ లాలపురా ముందు తీవ్ర అభ్యంతరం నమోదు చేసింది. ఈ అంశంపై ఎటువంటి చర్చ లేదా తార్కికం ఉండదని సూచించింది.

## సీఆర్పీఎఫ్ ఏఎస్ఐ ఆత్మహత్య

న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ నివాసం వద్ద గార్డ్ పోస్ట్ వద్ద తన సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకుని 53 ఏళ్ల సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు శనివారం తెలిపారు. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో జరిగినట్లు వారు తెలిపారు. బాధితుడిని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పిఎఫ్) అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌బీర్ సింగ్‌గా గుర్తించారు. ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ నివాసం వద్ద ఉన్న గార్డు పోస్ట్‌లో అతన్ని మోహరించినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. శనివారం పోస్టుమార్టం నిర్వహించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.

## ఆక్రమణల తొలగింపులో పారదర్శకం : కశ్మీర్ ఎల్‌జీ

జమ్మూ: కొనసాగుతున్న ఆక్రమణల వ్యతిరేక డ్రైవ్‌పై పెరుగుతున్న ఆందోళనల మధ్య, జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సామాన్య ప్రజల జీవనోపాధిని కాపాడుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. జమ్మూ కశ్మీర్ అంతటా గత నెలలో ప్రారంభించిన ఆక్రమణల వ్యతిరేక డ్రైవ్‌లో సామాన్యులు ప్రభావితమవుతారనే వాదనను తప్పుడు సమాచారమని ఆయన కొట్టిపారేశారు. ఈ డ్రైవ్ దాదాపు అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నుంచి తీవ్ర విమర్శలను పొందింది.

కొన్ని పాకెట్లలో నిరసనలను కూడా ప్రేరేపించింది. "అక్రమంగా భూమిని లాక్కున్న వ్యక్తులు మాత్రమే తొలగింపును ఎదుర్కొంటున్నారు. నేను వ్యక్తిగతంగా డిప్యూటీ కమిషనర్లు, సీనియర్ పోలీసు సూపరింటెండెంట్లను (డ్రైవ్) నిశితంగా పర్యవేక్షించాలని, అమాయకులు ప్రభావితం కాకుండా చూసుకోవాలని ఆదేశించా"నని ఆయన అన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఐఎంఎఫ్ పెడుతున్న షరుతులు ఊహకందని విధంగా ఉన్నాయి. ప్రస్తుతం సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే ఐఎంఎఫ్ షరతులు అంగీకరించడం తప్ప మరో గత్యంతరం లేదు.

– షెహబాబ్, పాకిస్తాన్ ప్రధాని



# రష్యా నెత్తుటి దాహానికి రెండు లక్షల మంది బలి

గతేడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న యుద్ధంలో ప్రాణనష్టం ఎక్కువగా ఉందని చెప్పుకోవచ్చు. ఇటు ఉక్రెయిన్, అటు రష్యాకు జరిగిన ప్రాణనష్టాన్ని కచ్చితంగా చెప్పలేకపోయినా అధికంగానే ఉంటుందని భావిస్తున్నారు. యుద్ధనష్టాలను బహిర్గతం చేసేందుకు క్రెవ్ సంసిద్ధంగా లేదు.

ప్రాణనష్టం పుతిన్ యుద్ధ లక్ష్యాలకు ఆటంకం కలిగించే అవకాశం లేదని రష్యా విశ్లేషకులు అంటున్నారు.

ఉక్రెయిన్‌లో మరణించిన, గాయపడిన రష్యన్ సైనికుల సంఖ్య రెండు లక్షలుంటుందని న్యూయార్క్ టైమ్స్ అభిప్రాయపడింది. అమెరికా, ఇతర పశ్చిమ అధికారుల ప్రకారం, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దండయాత్ర ఎంత ఘోరంగా ఉందో చెప్పడానికి ఇది స్పష్టమైన చిహ్నం. ప్రాణనష్టాన్ని అంచనా వేయడం చాలా కష్టమని అధికారులు అంటున్నారు ప్రత్యేకించి మాస్కో తన యుద్ధంలో మరణించిన, గాయపడిన వారిని మామూలుగా లెక్కలోకి తీసుకుంటుందని



విశ్వసిస్తున్నందున, తూర్పు ఉక్రెయిన్ నగరమైన బఖ్‌ముట్, సోలెడార్‌లో, చుట్టుపక్కల నుంచి హత్యలు ఇప్పటికే భారీగా పెరిగాయని వారు చెప్పారు. విజయం కోసం తహతహలాడుతూ, బఖ్‌ముత్‌ను మొత్తం తూర్పు డోన్‌బాస్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా భావించడంతో రష్యా సైన్యం పేలవమైన శిక్షణ పొందిన రిక్రూట్‌లు, మాజీ దోషులను నేరుగా ఉక్రెయిన్ షెల్లింగ్, మెషిన్‌గన్ల మార్గంలోకి పంపింది. ఫలితంగా రోజుకు వందలాది మంది సైనికులు మరణించడమో లేక గాయపడడమో జరిగిందని అమెరికన్ అధికారులు చెబుతున్నారు. ప్రాణనష్టం పుతిన్ యుద్ధ లక్ష్యాలకు ఆటంకం కలిగించే అవకాశం లేదని రష్యా విశ్లేషకులు అంటున్నారు. ఆయనకు దేశంలో ఎటువంటి రాజకీయ వ్యతిరేకత లేదు. రెండో ప్రపంచ యుద్ధంలో 8 మిలియన్లకు పైగా సోవియట్ దళాలు మరణించినప్పుడు దేశం ఎదుర్కొన్న పోరాటంగా యుద్ధాన్ని రూపొందించారు.

పుతిన్ ఉక్రెయిన్‌లో వందల వేల మంది ప్రాణనష్టాన్ని కొనసాగించగలరని తాము విశ్వసిస్తున్నామని అమెరికా అధికారులు చెప్పారు. మెరుగైన శిక్షణ పొందిన పదాతిదళ నిర్మాణాలను రష్యా రిజర్వ్‌లో ఉంచింది. అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ మార్క్ ఎ.మిల్లీ, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అన్నివైపులా 100,000 కంటే ఎక్కువ మంది సైనికులు మరణించారని అంచనా వేసింది. ఆ సమయంలో, ఈ సంఖ్యలు 120,000కి దగ్గరగా ఉన్నాయని అధికారులు ప్రైవేట్‌గా చెప్పారు. "ఇది ఇప్పుడు గణనీయంగా 100,000 కంటే ఎక్కువగా ఉం" జనరల్ మిల్లీ గత నెలలో జర్మనీలో ఒక వార్తా సమావేశంలో చెప్పారు. రష్యన్ టోల్‌లో సాధారణ మిలిటరీ, వాగ్నర్ గ్రూప్‌లోని వారి కిరాయి సైనికులు కూడా ఉన్నారు. నాటో, భాగస్వామ్య దేశాలకు చెందిన సీనియర్ మిలిటరీ, రక్షణ అధికారుల మధ్య గత నెలలో జరిగిన రెండు సమావేశాల్లో డాన్‌బాస్‌లో పోరాటం ఒక మాంసం గ్రైండర్‌గా మారిందని తెలిపారు.

# చిలీలో కార్చిచ్చు: 13 మంది మృతి

లాటిన్ అమెరికా దేశం చిలీ కార్చిచ్చులో చిక్కుకుపోయింది. అక్కడి అటవీ ప్రాంతాల్లో అగ్ని కీలలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. రహదారుల మీదకు దూసుకొస్తున్నాయి. వేడిగాలుల ఎఫెక్ట్‌తో వేల ఎకరాలు దగ్ధమవుతున్నాయి. వీటిని అదుపులోకి తెచ్చే క్రమంలో.. అలాగే వీటి నుంచి బయటపడే ప్రయత్నంలో 13 మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు వెల్లడించారు. చిలీ రాజధాని శాంటియాగోకు 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయోబయో, నుబుల్ ప్రాంతంలో కార్చిచ్చు దావానలంలా వ్యాపించిందని స్థానిక అధికారులు వెల్లడించారు. 14 వేల హెక్టార్ల అటవీ ప్రాంతం దగ్ధమైందని తెలిపారు. ఈ మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నంలో అగ్ని మాపక సిబ్బంది ఒకరు బలయ్యారు, మరికొందరికి తీవ్ర గాయలయ్యాయి. ఈ మంటలు రహదారి మీదకు దూసుకురావడంతో సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇంకో ఘటనలో అత్యవసర సేవల బృందానికి చెందిన హెలికాప్టర్ కూలిపోవడంతో మరో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. మొత్తంగా ఇప్పటివరకు 13 మంది చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ కార్చిచ్చుతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందని, దగ్గర్లోని



ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. ఇప్పటివరకు వందల ఇళ్లు కాలిపోయాయని హోంమంత్రి కరోలినా తోహా వెల్లడించారు. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో చిలీ ప్రభుత్వం అత్యయిక స్థితిని విధించింది. ఇంకా వేడిగాలులు తీవ్రత పెరిగే అవకాశం ఉందని నేషనల్ ఫారెస్ట్రీ కార్పొరేషన్ హెచ్చరించింది. గతంలో కంటే రెండు రెట్లు అధికంగా అటవీ ప్రాంతం దగ్ధమైనట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నామని తెలిపింది.

## క్వీన్ IIపై దాడికి పథకంవేసిన వ్యక్తి నేరాంగీకారం

లండన్: క్వీన్ ఎలిజబెత్ IIపై బతికుండగా దాడి చేయడానికి పథకం వేశానని అంగీకరించిన బ్రిటన్ సిక్కు వ్యక్తి అరెస్టు చేశారు. విండ్సర్ కాజిల్ మైదానంలో లోడ్ చేయబడిన క్రాస్‌బౌతో అరెస్టు చేసిన అతను శుక్రవారం దేశద్రోహ నేరాన్ని అంగీకరించాడు. జస్వంత్ సింగ్ చైల్ (21) రాజద్రోహం చట్టం కింద "హర్ మెజెస్టి క్వీన్ ఎలిజబెత్ ××ని గాయపరచడానికి లేదా ఆమెను అంతం చేయడానికి ఉద్దేశించిన అభియోగాన్ని అంగీకరించాడు. చంపేస్తామని బెదిరింపులకు పాల్పడినందుకు, ప్రమాదకర ఆయుధాన్ని కలిగి ఉన్నందుకు అతను నేరాన్ని అంగీకరించాడు.

## ఈయూ డీజిల్ ధర పరిమితి ఒప్పందం

బ్రస్సెల్స్: - ఆస్ట్రేలియాతో కూడిన సంకీర్ణం, యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి తాత్కాలిక ఒప్పందంలో భాగంగా గ్రూప్ ఆఫ్ సెవెన్‌లోని పారిశ్రామిక దేశాలు డీజిల్, కిరోసిన్ వంటి శుద్ధి చేసిన రష్యన్ చమురు ఉత్పత్తులపై ధరల పరిమితిని విధిస్తున్నాయని అమెరికా ఆర్థికమంత్రి జానెట్ యెల్లెన్ శుక్రవారం తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌లో దాదాపు సంవత్సరం నుంచి సాగిస్తున్న యుద్ధాన్ని ఆర్థిక వనరులు తగ్గించే లక్ష్యంతో రష్యన్ చమురు ఎగుమతులపై విధించిన అదే ధర పరిమితులను ఈయూ అనుసరిస్తుంది. "నేటి ఒప్పందం మేము డిసెంబర్‌లో నిర్ణయించిన రష్యన్ ముడి చమురు ఎగుమతులపై ధరల పరిమితిని నిర్మిస్తుంది. స్థిరమైన ప్రపంచ ఇంధన మార్కెట్లను ప్రోత్సహిస్తూ దాని చట్టవిరుద్ధ యుద్ధానికి నిధులు సమకూర్చడంలో రష్యా కీలకాదాయ ఉత్పత్తిదారుని పరిమితం చేసే మా లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో సహాయపడుతుం"దని యెల్లెన్ ఒక ప్రకటనలో తెలిపారు.



ఈయూ ప్రభుత్వాలు ఇంధనంపై ఈయూ ఆంక్షలతో సమానంగా రష్యన్ డీజిల్ అమ్మకాలపై బ్యారెల్‌కు 100 డాలర్ల ధర పరిమితిని నిర్ణయించడానికి తాత్కాలికంగా అంగీకరించాయి. 27 ఈయూ ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దౌత్యవేత్తలు ఆదివారం అమలులోకి వచ్చే నిషేధానికి ముందు రష్యా డీజిల్ ఇంధనం, జెట్ ఇంధనం, గ్యాసోలిన్‌లపై పరిమితిని విధించారు. ధరలు, ద్రవ్యోల్బణాన్ని పెంచే ప్రపంచ కొరతను నివారించడానికి దాని డీజిల్‌ను పాశ్చాత్యేతర దేశాలకు ప్రవహిస్తూనే రష్యా ఆదాయాన్ని తగ్గించడం దీని లక్ష్యం. టోపీ గురించిన వివరాలను జి-7 ప్రకటన, మూడు వేర్వేరు ఈయూ సభ్య దేశాల దౌత్యవేత్తలు అందించారు.

## ఆర్థిక ఇబ్బందుల మధ్య శ్రీలంక స్వాతంత్ర్య వార్షికోత్సవం

కొలంబో: శ్రీలంక తన 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని శనివారం నాడు జరుపుకుంది దివాలా తీసిన దేశంగా గుర్తింపు పొందడంతో ఆర్థిక ఇక్కట్ల మధ్య స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకునేందుకు ప్రజలు పెద్దగా ఆసక్తి కనబరచలేదు. చాలా మంది బౌద్ధులు, క్రైస్తవ మతాధికారులు రాజధానిలో వేడుకను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. అయితే కార్యకర్తలు, ఇతరులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలో డబ్బును వృధాగా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పర్యాటకం.. సంస్కృతి

చైతన్యరథం
https://www.telugudesam.org/

టూర్లకు వెళ్లేవారు స్మార్ట్‌గా ప్యాక్ చేస్తే, ప్రయాణం హాయిగా ఉంటుంది. లగేజ్ ప్యాకింగ్ గందరగోళంగా ఉంటే ప్రయాణం క్లిష్టంగా అవుతుంది. బడ్జెట్ కూడా ప్లాన్ చేసుకుంటే ఇబ్బంది లేకుండా చూసుకోవచ్చు.



# హాయి హాయిగా..

## వింటర్‌లో చూడదగిన ఐదు అద్భుతమైన ప్రదేశాలు



వింటర్‌లో ప్రయాణాలంటే చాలా మందికి ఇష్టం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి టూర్ ప్లాన్ చేసుకుంటుంటారు. ఈ సంధ్భంగా శీతాకాలంలోని భారతదేశంలో సందర్శించాల్సిన అందమైన ప్రదేశాలను, ఆ ప్రదేశాలు ఎక్కడెక్కడ ఉన్నాయో ఈ వారం పర్యాటకం స్పెషల్‌లో తెలుసుకుందాం.

1. గుల్మార్గ్ భారతదేశంలోని ఉత్తర రాష్ట్రమైన కశ్మీర్‌లో ఉన్న ఒక అద్భుతమైన హిల్ స్టేషన్. అందమైన మంచు కారణంగా శీతాకాలంలో ఇది బాగా ప్రాచుర్యం పొందింది. గుల్‌మార్గ్‌లోని మంచుతో నిండిన దృశ్యాలు అందంగా కనిపిస్తాయి. సాహస ప్రియులు ఇక్కడ ట్రెక్కింగ్‌ను ఆనందిస్తారు.
2. సిమ్లా మంచు కురిసే శీతాకాలంలో సిమ్లా, కుఫ్రీ చాలా అందంగా కనిపిస్తాయి. హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లా చుట్టూ కొండలు, మంచుతో కప్పబడిన అడవులు ఉంటాయి. ఇవి నగరాన్ని అందంగా చూపిస్తాయి. మాల్ రోడ్‌లో అనేక రెస్టారెంట్‌లు ఉంటాయి. అందమైన హిమాలయాల విశాల దృశ్యాలను ఆస్వాదించడానికి ఇది ఒక మంచి ప్రదేశం.
3. వాయనాడ్ చలికాలంలో మీకు చల్లని హిల్ స్టేషన్‌లు నచ్చకపోతే మీరు కేరళలో ఉన్న అందమైన దక్షిణ నగరం వయనాడ్‌ని సందర్శించవచ్చు. ఇక్కడి ఆహారం, సంస్కృతి, చరిత్ర మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. వయనాడ్ సంవత్సరం పొడవునా దేశం నలుమూలల నుంచి పర్యాటకులను ఆకర్షిస్తుంది.
4. డల్హౌసీ హిమాచల్‌లోని మరో అందమైన హిల్ స్టేషన్ డల్హౌసీ. శీతాకాలంలో సందర్శించడానికి డల్హౌసీ ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి.
5. గోవా ఒక అద్భుతమైన ప్రదేశం. ఇది సందర్శించడానికి మంచి ప్రదేశం. ఈ సమయంలో ఈ స్థలాన్ని సందర్శించడం ద్వారా మీ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించండి. ఆహ్లాదకరమైన వాతావరణం, నిర్మలమైన బీచ్‌లు, నైట్‌క్లబ్‌లు, వివిధ రకాల వాటర్ స్పోర్ట్స్, పార్టీలను ఆస్వాదించండి.

కళలు



## భారీ వేతనాలు వదులుకుని నృత్యసాధన

భారీ వేతనాలు 'భామా కలాపం'లో సత్యభామ బారెడు జడ ముందు చిన్నబోతున్నాయి. సిలికాన్ వ్యాలీ కంటే కూచిపూడి అగ్రహారమే గొప్పగా అనిపిస్తున్నది. ఐటీ దిగ్గజాలు నారాయణమూర్తి, ప్రేమ్‌జీ, సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్‌ల విజయ గాథలతో పోలిస్తే వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి మొదలైన గురుపరంపర నృత్య ప్రయోగాలే అబ్బురపరిచాయి. ఇంకేముంది, సాఫ్ట్‌వేర్ కొలువులు వద్దనుకున్నారు. రాజీనామాలు సిద్ధం చేసుకున్నారు. అద్దాల ఆఫీసులో లాగాఫ్ అయిపోయి నృత్యాలయంలో లాగిన్ అయ్యారు. ఇక్కడ ఒత్తిడిలేదు. అనుక్షణం ఆనంద నర్తనమే. ఎవరో తరుముతున్నట్టు కీబోర్డుపై పరుగులు పెట్టిన వేళ్లు నాట్య ముద్రలతో మురిపిస్తున్నాయి. కంప్యూటర్ స్క్రీన్ కారణంగా అలసిపోయిన కళ్లు సువిశాలంగా విప్పారి నవరసాలు పలికిస్తున్నాయి. గంటల తరబడి కుర్చీలకు పరిమితమై బరువెక్కిపోయిన శరీరాలు నృత్య సాధనతో తీరైన ఆకృతిని పొందుతున్నాయి.



## ఆకట్టుకుంటున్న హస్తకళా ప్రదర్శన

మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవి. వందల ఏళ్లుగా అవి వారసత్వంగా కొనసాగుతున్నాయి. భారతదేశానికే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టే హస్తకళలు, చేనేత వస్తువులు చాలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ పరిధిలోనున్న గీతామందిర్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా ప్రదర్శన కార్మిక క్షేత్రాన్ని ఆకర్షిస్తుంది. చేనేత కళాకారులకు ఉపాధి కల్పించేలనే ఆలోచనతో హస్తకళా ఎక్సిబిషన్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి చేనేత హస్తకళలు చేరేలా సొసైటీ కృషి చేస్తుంది. ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 40 మంది చేనేత కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచారు. ఇందులో పెయింటింగ్స్, బ్లాక్ మెటల్, బ్రాస్ ఐటమ్స్, కొండపల్లి బొమ్మలు, లక్క బొమ్మలు, కలంకారీ పెయింటింగ్స్, అద్దకములు, తోలు బొమ్మలు, లేస్ అల్లికలు, బంజారా ఎంబ్రాయిడరీలు, మంచి ముత్యాలు లాంటి సాంప్రదాయక హస్త కళలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి మాధ్యమలో హస్తకళ ఉత్పత్తులు ప్రదర్శించి విక్రయిస్తున్నారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



"కంటెంట్‌పై మాకు బాగా నమ్మకం ఉంది కాబట్టి 'వారిసు' సినిమాను ఫ్యామిలీతో కలిసి చూసేలా విలేకర్లకు స్పెషల్ షో వేశాం. దానికి విశేష స్పందన వచ్చింది."
- దిల్‌రాజు, నిర్మాత



67

లోకేశ్ కనగరాజ్-విజయ్ కాంబోలో వస్తున్న చిత్రం దళపతి 67 సినిమాకు లియో టైటిల్‌ను మేకర్స్ ఫైనల్ చేశారు.



## లాక్‌డౌన్‌లో నా ప్రతిభకు మెరుగులు దిద్దుకున్నా...

శృతిహాసన్ కేవలం నటనకు మాత్రమే పరిమితం కాకుండా గాయనిగా కూడా రాణిస్తున్నది. పలు ప్రైవేట్ ఆల్బమ్స్‌లో ఈ భామ పాటలు పాడిన విషయం తెలిసిందే. నటనతో పాటు గానం, గీత రచన తనకు ఇష్టమైన వ్యాపకాలని చెప్పింది శృతిహాసన్. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ నేను ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు పాటల గురించి అస్సలు మాట్లాడేదాన్ని కాదు. అలా చేస్తే సినిమాలకు దూరం అవుతానేమో అనిపించేది. అయితే కొన్నేళ్లు గడచిన తర్వాత నటనతో పాటు పాటలకు కూడా సమ ప్రాధాన్యతనిచ్చాను. లాక్‌డౌన్ సమయంలో గాయనిగా నా ప్రతిభకు మరింతగా మెరుగులు దిద్దుకున్నా. గీతాన్ని ఆలపించడంతో పాటు రచన చేయడం నాకు దేవుడిచ్చిన గొప్ప బహుమతి అనుకుంటున్నా. నాలోని భావాల్ని ప్రపంచానికి తెలియపరచడానికి పాట ఓ చక్కటి సాధనంగా ఉపయోగపడుతుంది' అని చెప్పింది. ప్రస్తుతం ఈ భామ ప్రభాస్ సరసన 'సలార్‌లో నటిస్తుంది.



## మెరుగైన చికిత్స కోసం విదేశాలకు తారకరత్న?

నందమూరి తారకరత్న మెదడుకు స్కాన్ తీసినట్లు టీడీపీ హిందుపూర్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీ అంబికా లక్ష్మీనారాయణ వెల్లడించారు. వచ్చే రిపోర్టులను బట్టి మెదడు పరిస్థితి ఎలా ఉందని తెలుస్తుందని, దాన్ని బట్టి కుటుంబసభ్యులు తారకరత్నను విదేశాలకు తీసుకెళ్లే ఆలోచన చేస్తున్నారని తెలిపారు. కాగా జనవరి 27న 45 నిమిషాలు గుండె ఆగిపోవడం వలన తారకరత్న మెదడులో మెదడులో నీరు చేరి మెదడు వాచిందని, వాపు తగ్గిన వెంటనే బ్రెయిన్ రికవరీ అవుతుందని వైద్యులు తెలిపారు.తారకరత్న ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు నందమూరి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నారు. అలాగే హెల్త్ బులిటెన్ విడుదల చేస్తున్నారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 9 నుంచి జరగనుంది.



## జిమ్నాస్ట్ దీపా కర్మాకర్‌పై 21 నెలల నిషేధం

భారతీయ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్‌పై 21 నెలల నిషేధం విధించారు. నిషేధిత ఉత్ప్రేరకాలు వాడినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఏడాది జూలై 10వ తేదీ వరకు ఆమెపై నిషేధం అమలులో ఉంటుందని ఇంటర్నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. నిషేధిత ఉత్ప్రేరకం హిగనమైన్ పరీక్షలో ఆమె పాజిటివ్‌గా తేలినట్లు అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమె డోపింగ్‌కు పాల్పడినట్లు రుజువైంది. వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ప్రకారం హిగనమైన్ నిషేధిత లిస్టులో ఉంది.

### నేటి మ్యాచ్‌లు

జింబాంబ్వే x వెస్టిండీస్
(మ.1.30 నుంచి)

# భారత్‌పై గెలుపే లక్ష్యంగా..

## 'డుప్లికేట్ అశ్విన్'తో కంగారూల స్పిన్ మంత్ర!



బోర్డర్ గావస్కర్ ట్రోఫీ కోసం భారత్, ఆస్ట్రేలియా క్రికెటర్లు సన్నద్ధం అవుతున్నారు. ఫిబ్రవరి 9న నాగ్‌పూర్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుండగా.. ఆసీస్ క్రికెటర్లు ఇప్పటికే బెంగళూరు చేరుకున్నారు. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ముందు జరుగుతోన్న ఈ నాలుగు టెస్టుల సిరీస్ ఇరు జట్లకూ ఎంతో కీలకం. ఆస్ట్రేలియా ఇప్పటికే దాదాపుగా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుకోగా.. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో 2-0 లేదా 3-1 తేడాతో గెలిస్తే భారత్ కూడా ఫైనల్ చేరుకుంటుంది. టీమిండియా ఫైనల్ చేరితే గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది. దీంతో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలోనే ఓడిస్తే.. టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికాను ఎదుర్కోవడం తేలికవుతుందనే భావనలో ఆసీస్ మేనేజ్‌మెంట్ ఉంది. 2004 నుంచి భారత గడ్డ మీద టెస్టు సిరీస్ గెలవకపోవడంతో.. ఈసారి ఎలాగైనా సరే గెలవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా ఉంది. భారత స్పిన్ అస్త్రం రవిచంద్రన్ అశ్విన్‌తో తమకు ముప్పు పొంచి ఉందని ఆసీస్ భావిస్తోంది. అందుకే అశ్విన్‌ను ఎదుర్కోవడం కోసం అచ్చం అతడి బౌలింగ్ యాక్షన్‌ను తలపించే మహీష్ పిథియా అనే 21 ఏళ్ల స్పిన్నర్ సేవలను ఆస్ట్రేలియా ఉపయోగించుకుంటోంది. గురువారం డుప్లికేట్ అశ్విన్ బౌలింగ్ ఆసీస్ ఆటగాళ్లు స్మిత్, లబుచానే, ట్రావిస్ హెడ్ తదితరులు ప్రాక్టీస్ చేశారు. గుజరాత్‌లోని జునాగఢ్‌కు చెందిన మహీశ్.. 11 ఏళ్లు వచ్చే వరకూ అశ్విన్ బౌలింగ్‌ను చూడలేదు. అతడికి పదకొండేళ్లు వచ్చే వరకు ఇంట్లో టీవీ లేకపోవడమే దీనికి కారణం. 2013లో వెస్టిండీస్‌పై అశ్విన్ బౌలింగ్ చూసిన పిథియా అప్పటి నుంచి అతణ్ని ఆరాధించడం మొదలుపెట్టాడు.

చైతన్యరథం

LISTEN
WATCH



తెలంగాణ లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుంది. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అవుతుంది. వచ్చే ఎన్నికలకు పార్టీ శ్రేణులు అన్నీ సన్నద్ధం అవుతున్నాయి.

- బక్కని నర్సింహులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు

# 'గంధర్వ గాయిని' వాణీ జయరాం

- నందమూరి బాలకృష్ణ

"గాన కోకిల" వాణీ జయరాం మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది. తన పాటలతో భారతీయ సంగీతానికి ఎల్లలు లేవని చాటిచెప్పారు. 14భాషల్లో 10వేల పాటలు పాడిన "గంధర్వ గాయిని" వాణీ జయరాం. "పద్మభూషణ్" సహా 3సార్లు జాతీయ స్థాయిలో "ఉత్తమ గాయిని" అవార్డులు, రివార్డులు ఆమె ప్రతిభకు తార్కాణం."పద్మభూషణ్" అందుకోకుండానే కనుమరుగు కావడం బాధాకరం.

వాణీ జయరాం ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## రావుల దంపతుల ఆశీర్వాదం

వనపర్తి జిల్లా మదనాపురంలో మాజీ యం.పి టి.సి సభ్యులు నాగన్న యాదవ్ మనవరాలి డోలారోహణంలో శనివారం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి రావుల వరలక్ష్మి దంపతులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు వారితో పాటు వనపర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్ గారు, సీనియర్ టిడిపి నాయకులు కానాయపల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్ గారు, బాలయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

## గాయని వాణీ జయరామ్ మృతి విచారకరం: కాసాని

ప్రముఖ గాయని వాణీ జయరామ్ హఠాన్మరణంపై తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పద్నాలుగు భాషల్లో పది వేలకు పైగా పాటలు పాడిన గొంతు మూగబోవడం చిత్రపరిశ్రమకి తీరని లోటన్నారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన పద్మభూషణ్ పురస్కారం అందుకోకుండానే వాణి జయరాం దివికేగడం విచారకరమని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.

## వాణీ జయరాం మృతి పట్ల టిటిడిపి నేతల సంతాపం

ప్రముఖ నేపథ్య గాయిని వాణీ జయరాం మృతి పట్ల తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "పద్మభూషణ్" పురస్కారం అందుకోకుండానే ఆమె కనుమరుగు కావడం విచారకరంగా పేర్కొన్నారు. భౌతికంగా మనకు దూరమైనా ఆమె పాటల రూపంలో సజీవంగా మనకళ్ల ముందే ఉంటారని కొనియాడారు.

# కాసానికి మంద కృష్ణ పరామర్శ



ఇటీవల మృతి చెందిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తల్లి కౌసల్య మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విచారం వ్యక్తం చేశారు. శనివారం బాచుపల్లిలోని జ్ఞానేశ్వర్ స్వగృహంలో కాసాని కౌసల్య చిత్రపటం ముందు పూలు ఉంచి నివాళులు అర్పించారు. బాచుపల్లి సర్పంచ్‌గా గ్రామాభివృద్ధి కోసం విశేష కృషి చేశారని ఆమె సేవలను గుర్తుచేశారు. మాతృమూర్తిని కోల్పోయిన కాసాని జ్ఞానేశ్వర్ ను మంద కృష్ణ పరామర్శించారు. టిడిపి రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంద కృష్ణ వెంట కాసాని కౌసల్యకు నివాళులర్పించిన వారిలో తెలంగాణ టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, తెలంగాణ రాష్ట్ర అనాథ పిల్లల హక్కుల సంరక్షణ కమిటీ కార్యనిర్వహక అధ్యకుడు బి.వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, సావులు, టీడీపీ రాష్ట్ర నాయకులు అజ్మీరా రాజు నాయక్, వెజెండ్ల కిషోర్, మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు మెట్టుకాడి శ్రీనివాస్, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ నాయకులు నర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

# కాసానికి రావుల, మహిళా నేతల పరామర్శ



మాతృమూర్తిని కోల్పోయిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ గారిని శనివారం ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ఆధ్వర్యంలో టీడీపీ మహిళా నేతలు పరామర్శించారు. బాచుపల్లిలోని ఆయన స్వగృహంలో దివంగత కాసాని కౌసల్య చిత్రపటం ముందు పుష్పాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, ఇతర జ్ఞానేశ్వర్ గారి కుటుంబ సభ్యులకు టిడిపి నేతలు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, మహిళా నేతలు షకీలా రెడ్డి, సూర్య దేవర లత, లీలా పద్మ, శైలజ, తదితరులు ఉన్నారు.

# కాసానికి రాజాసింగ్ పరామర్శ



మాతృమూర్తిని కోల్పోయిన తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గోషమహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ శనివారం పరామర్శించారు. బాచుపల్లి లో ఆయన స్వగృహంలో దివంగత కాసాని కౌసల్య చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, బండారి వెంకటేష్ ఇతర కుటుంబ సభ్యులకు రాజా సింగ్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆయన కాసాని జ్ఞానేశ్వర్ తో ఏకాంతంగా భేటీ అయ్యారు. కార్యక్రమంలో టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, ఆంధ్రప్రదేశ్ ఎస్సి.ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు అజ్మీరా రాజు నాయక్, సత్యనారాయణ, మాదాపూర్ రాజు, చంద్రహాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి: టిడిపి



తెలంగాణ అసెంబ్లీలో సోమవారం ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించుట కొరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించే విధంగా ప్రయత్నం చేయమని ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ తరుపున జిల్లా కలెక్టర్‌ను కలసి వినతి పత్రం ఇవ్వటం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు , చేతుల నాగేశ్వరరావు , పాలడుగు క్రిష్ణప్రసాద్ , బొడేపూడి రవికుమార్ , మాజీ సర్పంచ్ రేమళ్ల వెంకన్న, బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా.. ఉల్లాసంగా...

## గల్లా అరుణ స్వగ్రామం దిగువమాఘంలో అపూర్వస్వాగతం



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం 9వరోజు పాదయాత్ర పూతలపట్టు నియోజకవర్గంలోని వజ్రాలపల్లి క్యాంప్ సైట్ నుంచి శనివారం ప్రారంభమైంది. తనను కలవడానికి వచ్చిన అభిమానులు. కార్యకర్తలు. ప్రజలతో యువనేత సెల్ఫీలు దిగారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి



సెల్ఫీ ఇవ్వడంపై స్థానికులు ఆనందం వ్యక్తంచేశారు. దారిపొడవునా స్థానికులు చెబుతున్న సమస్యలను ఓపిగ్గా వింటూ నేనున్నాన్న భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు బిసి



సామాజికవర్గీయులతో ముఖాముఖి సమావేశమయ్యారు. జగన్మోహన్ రెడ్డి వచ్చాక కుర్చీలు కూడా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఒక్క రూపాయి కూడా విడుదలచేయలేదని బిసిలు వాపోయారు. వంకమిట్టలో మామిడిరైతులు లోకేష్ ను కలిసి తమ ఇబ్బందులను తెలియజేశారు. కోర్టులో పత్రాలు కొట్టేసిన దొంగ వ్యవసాయమంత్రి అయితే రైతులకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు.



పాదయాత్ర రహదారిలో పలువురు లోకేష్ ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. కొండ్రాజుకాల్వలో భోజన విరామం అనంతరం మహిళలతో భేటీ అయిన లోకేష్ తిరిగి పాదయాత్రను కొనసాగించారు. కలిసి మాజీమంత్రి గల్లా అరుణకుమారి స్వగ్రామమైన దిగువమాఘంలో ప్రజలు, కార్యకర్తలు లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. భారీ గజమాలలు, మంగళహారతులతో మహిళలు నీరాజనాలు పలికారు. అరుణకుమారి తండ్రి రాజగోపాల్ నాయుడు విగ్రహానికి లోకేష్ పూలమాల వేసి నివాళు





లర్పించారు.

**టీడీపీ అభిమానినని ఇంటి బిల్లులు వేయడం లేదు**
**-యోగానంద చౌదరి, నల్లంగాడు గ్రామం, బంగారుపాళ్యం మండలం.**

టీడీపీ పాలనలో మా అమ్మ గోపమ్మ పేరుతో మాకు ఇల్లు వచ్చింది. అప్పట్లో మాకు ఒక రూపాయి బిల్లు వచ్చింది.



వైసిపి అధికారంలోకి వచ్చాక మాకు ఇంటి బిల్లులు వేయడం లేదు. అధికారులు తమ చుట్టూ 3ఏళ్లుగా తిప్పించుకుంటున్నారు. వలంటీర్ ను అడిగితే మీ టీడీపీ వాళ్లకు బిల్లులు రావు అని చెబుతున్నారు. అప్పుచేసి ఇల్లు కట్టాను. బిల్లులు రాకపోతే మేము అప్పులు కట్టలేని పరిస్థితి. టీడీపీ అధికారంలోకి వచ్చాక మాకు బిల్లులు వేయించి ఆదుకోవాలి.



మామిడి పంటకు వాడే మందులు



పనిచేయడంలేదు..నష్టాల్లో కూరుకుపోయాం
-విజయనాయుడు, మామిడి రైతు, నల్లంగాడు గ్రామం.

వైసిపి పాలన వచ్చిన నాటినుండి మామిడి పంటకు వాడే పురుగు మందులు మొత్తం నీళ్ల మాదిరి ఉన్నాయి. ఎకరాకు సుమారు 20వేలు విలువచేసే మందులు కొరుతున్నాం. పూత, పిందె రావడం లేదు. పంట దిగుబడి పూర్తిగా పడిపోయింది. పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. డ్రిప్ ను ప్రభుత్వం ఇవ్వడం లేదు. మామిడి రైతులం పూర్తిగా సంక్షోభంలో ఉన్నాం. మీరే ఆదుకోవాలి బాబు.

మేం టీడీపీ వాళ్ళమని వేధిస్తున్నారు.. అధికారులు పట్టించుకోవడం లేదు!
**-సుమిత, నల్లంగాడు గ్రామం.**

మా ఇంటికి 4పక్కల వైసిపి వాళ్లే ఉన్నారు. మేము టీడీపీ వాళ్ళమని మమ్మల్ని చాలా వేధిస్తున్నారు. వైసిపి రాక



ముందు నుండి వేధించేవాళ్ళు. అధికారంలోకి వచ్చాక మరీ ఎక్కువైంది. మేము మానసికంగా నలిగిపోతున్నాం. మాకు నడకదారి కూడా లేకుండా చేస్తున్నారు. మా గోడ పక్కనే గుంతలు తవ్వి, మరుగుదొడ్లు కట్టారు. మా ప్రహరీ గోడ కూలిపోయింది. రెవెన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. అధికారంలోకి వచ్చాక మీరే మా సమస్యను పరిష్కరించాలి సార్.

**టీడీపీ అభిమానినని 61ఏళ్ళు వచ్చినా పెన్షన్ ఇవ్వడంలేదు**
**-బాల సుబ్రహ్మణ్యం, చిరు వ్యాపారి, రామానాయుడుపాలెం.**

నేను టీడీపీ అభిమానినని నాకు 61 ఏళ్ళు వచ్చిన పెన్షన్ ఇవ్వడం లేదు. నేను చిన్న వ్యాపారం పెట్టుకుని బతుకుతున్నాను. జగనన్న తోడు పథకం కూడా ఇవ్వడం లేదు. లోన్లు కూడా ఇవ్వడం లేదు. వడ్డీ వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్నాను. నాకు మీరు అధికారంలోకి వచ్చాక న్యాయం చేయాలి.

**గిట్టుబాటు ధరలు లేవు, ఎరువుల ధరలు పెరిగాయి!**
**-తుంబకుప్పం గ్రామస్తుల ఆవేదన**

వైసిపి ప్రభుత్వం వచ్చాక మామిడిరైతులకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. గతంలో డ్రిప్ పరికరాలు ఇచ్చేవారు. ఇప్పుడు నిలిపివేశారు. ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగాయి. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తున్నారు. దీనివల్ల ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప మాకు గత్యంతరం లేదు.